ఉత్తమ బోధనే లక్ష్యం

- అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు
- బడి బయట ఉండే పిల్లలను గుర్తిస్తాం
- ప్రజాశక్తితో జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించడమే లక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె శామ్యూల్ పేర్కొన్నారు. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడి బయట ఉండే పిల్లలను గుర్తించి వెంటనే వారిని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఈవో : కర్నూలు జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లోని చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఉపాధ్యాయుల ద్వారా మరింత నాణ్యమైన బోధన అందేలా కృషి చేస్తున్నాం. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడే విధంగా ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులను తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని పాఠశాలలో డిజిటల్ బోర్డులు కూడా ఏర్పాటు చేశాం. వాటి ద్వారా విద్యార్థులకు సబ్జెక్టులపై మరింత లోతైన అవగాహన కల్పిస్తున్నాం.

పశ్చిమ ప్రాంతంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది? అక్కడ విద్యార్థుల నమోదుకు ఎలాంటి చర్యలు చేపట్టారు?

డీఈవో : ఆదోని పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుంది. అక్కడ విద్యార్థుల తల్లిదండ్రులు వలసలకు వెళితే వారి కోసం ప్రత్యేకంగా సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేశాం. ఇప్పుడు బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి బడి బయట ఉండకుండా పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించి వారికి విద్య ప్రాధాన్యత తెలియజేసి పాఠశాలల్లో విద్యార్థులు చేర్పించేలా చూస్తున్నాం.

ఇటీవల కాలంలో కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్స్ ప్రవేశాలకు అధికంగా డిమాండ్ ఉంది? సీట్ల పెంపునకు చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కూడా విన్నవిస్తున్నాయి కదా?

డీఈవో : ఇటీవల కాలంలో కస్తూర్బా, మోడల్ స్కూల్స్‌తో పాటు ఇతర రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ల కోసం సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. మోడల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను అందులో ఉన్న సీట్లకు అనుగుణంగానే భర్తీ చేస్తున్నాం. ఇంకా సీట్లు పెంచాలని అనేక సంఘాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి. వాటిని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది.

జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తున్నారు? ఫీజుల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఈవో : ప్రభుత్వాన్ని నిబంధనలకు అనుగుణంగానే ఫీజులను వసూలు చేయాల్సి ఉంటుంది. ఎక్కడైనా కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలను ఉల్లంఘిస్తూ ఫీజులు వసూలు చేసినట్లు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సంబంధిత పాఠశాలలో తనిఖీ చేసి తగు చర్యలు తీసుకుంటాం. అధికంగా ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల భర్తీ ద్వారా ఎంపికైన విద్యార్థుల నుండి కొన్ని యాజమాన్యాలు ఫీజులను వసూలు చేస్తున్నాయి? అలాంటి యాజమాన్యాలపై ఏమైనా చర్యలు తీసుకున్నారా?

డీఈవో : ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల నుండి ప్రత్యేకంగా ఫీజులను వసూలు చేయకూడదు. అలా చేస్తే సంబంధిత పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే విచారణ చేస్తాం. కొన్ని ఫిర్యాదులు వచ్చాయి..వెంటనే సంబంధిత పాఠశాల యాజమాన్యాలతో మాట్లాడి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా విద్యాబోధన అందిస్తున్నాం.

నేటి నుంచి పింఛన్ల పంపిణీ

- పెంచిన పింఛన్‌తో పాటు బకాయి కూడా - ఒకే రోజులో పంపిణీ పూర్తికి చర్యలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సామాజిక భద్రతా పింఛన్లను సోమవారం పింఛనుదారుల ఇంటి వద్దే పంపిణీ చేయడానికి ప్రభుత్వం పటిష్ఠమైన ఏర్పాట్లు చేసింది. పింఛన్ల పంపిణీ విషయంలో అనుసరించాల్సిన విధి విధానాలను ఇప్పటికే సచివాలయ సిబ్బందికి స్పష్టం చేసింది. ఒక్కరోజులోనే పంపిణీ చేయించాలని, అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరన్నా మిగిలిపోయి ఉంటే రెండోరోజు పూర్తి చేయాలని నిర్దేశించింది. పెంచిన పింఛన్‌తో పాటు మూడు నెలల అరియర్స్ కలిపి మొత్తం రూ.7వేలు సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు పంపిణీ చేపట్టనున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 4.02 లక్షల మందికి ఈ మేరకు లబ్ధి చేకూరనుంది..

సామాజిక భద్రత పింఛన్లను రూ.4వేలు పెంచుతామని టిడిపి కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్‌ను జులై 1 నుంచి పంపిణీ చేయనున్నారు. పెంచిన పింఛన్‌తో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు నెలకు రూ.వెయ్యి చొప్పున బకాయితో కలిపి మొత్తం రూ.7వేలను లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణీ చేయనున్నారు. సచివాలయ సిబ్బందితో పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేపట్టారు. కర్నూలు జిల్లా పరిధిలో 10,200 క్లసర్టు ఉండగా 4,850 మంది సిబ్బంది ద్వారా పంపిణీ చేయనున్నారు. వారంతా శనివారం బ్యాంకుల నుంచి పింఛన్ పంపిణీ డబ్బులను డ్రా చేసుకుని పంపిణీకి సిద్ధం చేసుకున్నారు. ఒక్కో సిబ్బందికి 50 పింఛన్ల చొప్పున విభజించారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభించి సాధ్యమైనంత వరకూ ఆ రోజు సాయంత్రానికి లబ్ధిదారులందరికీ పింఛన్లను పంపిణీ చేసేలా చర్యలు చేపడుతున్నారు. వైసిపి ప్రభుత్వం మొత్తం 16 రకాల పింఛన్లను పంపిణీ చేయగా కూటమి ప్రభుత్వం ఆ పింఛన్ల సంఖ్యను 28 కేటగిరీలుగా విభజించింది. సామాజిక భద్రతా పింఛన్లతో పాటు దివ్యాంగులు, తలసేమియా, కిడ్నీ వ్యాధుల బాధితులు, ఇతర వ్యాధులు బాధితులను కేటగిరిలుగా విభజించారు. కర్నూలు జిల్లాలో 2,11,431 మంది పింఛన్‌దారులు, నంద్యాల జిల్లాలో 1,90,725 మంది పింఛన్‌దారులు మొత్తం ఉమ్మడి కర్నూలు జిల్లా కలిపి 4,02,156 మంది పింఛన్‌దారులు ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో జూన్‌లో పింఛన్ల పంపిణీకి రూ.175.60 కోట్లు ఖర్చు చేయగా పెంచిన పింఛన్, బకాయితో కలిపి జులై నెలలో రూ.351 కోట్లను పంపిణీ చేయనున్నారు. మొత్తం లబ్ధిదారుల్లో వృద్ధాప్య పింఛన్‌దారులే 2.41 లక్షల మంది ఉన్నారు. వీరికి జులై నెలలో రూ.7వేల చొప్పున పంపిణీ చేయనున్నారు. ఇందు కోసం రూ.169.37 కోట్లను కేటాయించనున్నారు. దివ్యాంగులకు గతంలో రూ.3వేలు ఉన్న పింఛన్‌ను టిడిపి కూటమి ప్రభుత్వం రూ.6 వేలకు పెంచింది. కర్నూలు జిల్లాలోని 31,764 మంది వికలాంగులకు, నంద్యాల జిల్లాలోని 24,077 మంది వికలాంగులకు మొత్తంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 55,841 మంది వికలాంగులకు ఈ పెంచిన పింఛన్‌ను అందించనున్నారు. ఇందు కోసం రూ.33.50 కోట్లను కేటాయించనున్నారు. పూర్తి వైకల్యం కలిగిన వికలాంగులకు గతంలో ఉన్న రూ.5వేల పింఛన్‌ను రూ.15 వేలకు పెంచారు. పక్షవాతం బారినపడి వీల్‌చైర్, మంచానికే పరిమితమైన వారికి, తీవ్రమైన కండరాల బలహీనత, ప్రమాదాల బారిన పడి పూర్తిగా వికలాంగులైన వారికి ఈ పెంచిన పింఛన్‌ను అందించనున్నారు. బోధకాలు, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, గుండె మార్పిడి, డయాలసిస్ రోగులకు గతంలో రూ.5వేల పింఛన్‌ను రూ.10వేలకు పెంచారు. జులై 1న వారికి కూడా పెంచిన పింఛన్‌ను అందించనున్నారు.

ఆందోళనలో ఎఎన్ఎంలు..

పింఛన్ల పంపిణీ బాధ్యతను ఎఎన్ఎంలకు కూడా అప్పగించారు. పింఛన్ల పంపిణీలో పాల్గొనడం వల్ల వ్యాక్సినేషన్ టీకాలు వేయడం వంటి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుందని ఎఎన్ఎంలు చెబుతున్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యత నుంచి మినహాయింపు ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు. ఎలాంటి సంబంధమూ లేని ఎఎన్ఎంలకు బాధ్యత అప్పగించడం ఏమిటని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జులై 1 నుంచి ఆగస్టు చివరి వరకు రెండు నెలలు డయేరియాపై సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పింఛన్ల పంపిణీ బాధ్యత వల్ల డయేరియా అవగాహన కార్యక్రమానికి ఆటంకం కలుగుతుందని, అధికారులు గమనించాలని ఎఎన్ఎంలు కోరుతున్నారు.

వైద్యుల సేవలు అభినందనీయం

- ఐఎంఎ నిర్వహించిన డాక్టర్స్ డే వేడుకల్లో రాష్ట్ర మంత్రి టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కోవిడ్ సమయంలో వైద్యులు అందించిన సేవలు అభినందనీయమని, అందుకే వైద్యులను ప్రత్యక్ష దైవాలుగా అభివర్ణిస్తారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టిజి.భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని బి క్యాంపులో ఉన్న ఐఎంఎ భవన్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్స్ డే వేడుకల్లో మంత్రి టిజి భరత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైద్య పితామహుడు డాక్టర్ బిసి.రాయ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ బాలమద్దయ్య,డాక్టర్ శివశంకర్‌రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్‌రామ చంద్రనాయుడు, డాక్టర్ ఎస్‌వి.రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంత్రి టిజి.భరత్ మాట్లాడుతూ కరోనా సమయంలో కుటుంబ సభ్యులే ఒకరితో ఒకరు కలవలేని పరిస్థితుల్లో, వైద్యులు కరోనా ఉందని తెలిసినా పేషెంట్లకు అందించిన సేవలు అభినందనీయమని చెప్పారు. కర్నూలు నగరంలో ఐఎంఎ భవనాన్ని నిర్మించడం, అందులో తమ టీజీవి గ్రూపు భాగస్వామ్యం ఉండడం ఆనందంగా ఉందని తెలిపారు. తాను ఎమ్మెల్యే కావడంలో అందరితోపాటు వైద్యుల ఆశీస్సులు కూడా ఉన్నాయన్నారు. అందరి ఆశీస్సులతో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని తెలిపారు.కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను తాను ఆకస్మికంగా తనిఖీ చేశానని, ప్రభుత్వ వైద్యశాలలో అనేక సమస్యలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వాటన్నింటిని ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కర్నూలు నగరంలో ప్రైవేటు హాస్పిటల్స్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యశాలను తీర్చిదిద్దుతామని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పారిశ్రామిక, ఐటి రంగం రాష్ట్రానికి ముఖచిత్రం వంటివన్నారు. ఈ రెండు రంగాల్లో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గతంలో చెప్పిన మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కృషి చేస్తామని వివరించారు. కర్నూలు జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైద్య రంగంలో వస్తున్న ఆధునిక వైద్య చికిత్సలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ సమాజంలో వైద్యుల పాత్ర మరువలేనిదని తెలిపారు. ఎంతో మంది పేదలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను ఆమె అభినందించారు. వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామచంద్రనాయుడు, డాక్టర్ ఎస్‌వి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఐఎంఎ కార్యక్రమాలకు రాజ్యసభ మాజీ సభ్యులు టిజి.వెంకటేష్, ఆయన తనయుడు రాష్ట్ర మంత్రి టిజి. భరత్ అందిస్తున్న సహకారం మరువలేనిదని చెప్పారు. ముఖ్యంగా కర్నూలు నగరంలో ఐఎంఎ భవన నిర్మాణానికి వారు అందించిన సహకారం మరువలేమని తెలిపారు. అనంతరం డాక్టర్స్ డేను పురస్కరించుకొని సీనియర్ వైద్యులను టిజి.భరత్, గౌరు చరిత సన్మానించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రిని, ఎమ్మెల్యేను వైద్యులు సన్మానించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి టిజి.భరత్

దంచికొట్టిన వాన

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

కర్నూలు నగరంలో ఆదివారం రాత్రి వాన దంచికొట్టింది. ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఉదయం ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. వర్షం వల్ల వర్షపు నీరు ప్రధాన రోడ్లపై భారీగా ప్రవహించారు. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరాయి. నగరంలోని రాజ్ విహార్ కూడలి, బళ్లారి చౌరస్తా, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, కృష్ణా నగర్ ప్రాంతాల్లో రోడ్డు మీద వర్షపు నీరు భారీగా ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. లక్ష్మీనగర్ ప్రాంతంలో కాల్వల్లోని మురుకి నీరు వీధుల్లోకి చేరాయి. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

అర్ధరాత్రి కూలిన 25 ఏళ్లనాటి వృక్షం

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

పచ్చదనం కొంతైనా కానరాని కర్నూలు కాంక్రీటు నగరంలో 26 ఏళ్లనాటి వృక్షం నేలకు ఒరిగింది. కర్నూలు ఎస్‌బిఐ సర్కిల్ సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు చిన్న పిల్లల పార్కు ప్రధాన ద్వారం ముందు ఉన్న భారీ వృక్షం శనివారం అర్ధరాత్రి దాటాక కూలిపోయింది. ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గతంలో జరిగిన రోడ్డు విస్తరణ లో వృక్షం వేళ్ళు దెబ్బతిని ఇలా జరిగి ఉండొచ్చని , ఆ వృక్షం దాదాపు 25 ఏళ్ల నాటిది అయి ఉండొచ్చు అని స్థానికులు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే శ్యాంబాబు రాక

ప్రజాశక్తి-మద్దికేర

మద్దికేరకు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ. శ్యాంబాబు వస్తున్నట్లు కర్నూలు పార్లమెంటరీ కార్యదర్శి గూడూరు ధనంజయుడు ఆదివారం విలేకరులకు తెలిపారు. సిఎం ఆదేశాల మేరకు మద్దికేర పోలీస్ స్టేషన్ ఆవరణలో జరగబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి రానున్నట్లు తెలిపారు. మద్దికేరలో ఉదయం 10 నుండి 11 గంటల వరకు ముగించుకుని, పెరవలిలో 11 నుండి 12 గంటల వరకు పింఛన్లను పంపిణీ చేస్తారని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-పత్తికొండ

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత గా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ కో132/33కేవీ పత్తికొండ సబ్ స్టేషన్ మెయింటినెన్స్ ఎఇ ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం పత్తికొండ పట్టణంలోని ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం, హోసూర్ మహాత్మ నరసింహస్వామి ధ్యాన మందిరం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ట్రాన్స్ కో ఎఇ ప్రభాకర్ పాల్గొని మొక్కలు నాటారు. ప్రకృతిలో చెట్లు కార్బన్‌డైక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని అన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ అందక అనేకమంది మరణించారని గుర్తు చేశారు. చెట్లకు పెంచడం మనందరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పింజరిబాబు, పులివేణి చంద్రశేఖర్,రంగన్న, హుసేని పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై దృష్టి పెట్టండి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉండే సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం నూతన ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవాలని కార్యకర్తలకు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి పిలుపునిచ్చారు .ఆదివారం కర్నూలు కార్మిక కర్షక భవనంలో పాతబస్తీ సిపిఎంకార్యకర్తల సర్వ సభ్య సమావేశం ఎస్ఎండి షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గౌస్ దేశాయ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రజా సమస్యల పరిష్కార దశగా పని చేయకపోవడం వల్లే రాజకీయంగా మట్టి కరిచిపోయిందన్నారు. ఇప్పటి ప్రభుత్వం తెలుసుకొని మసలు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు. ఎర్ర బురుజు లో మ్యాన్ హోల్స్ గత నాలుగు నెలలుగా తెరిచి ఉన్నాయని, ద్విచక్ర వాహనదారులకు ప్రమాదకరంగా మారినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొండారెడ్డి బురుజు దగ్గర సర్కిల్‌లో రిపేరు చేయలేదని, వదిలి వెళ్లడంతో ట్రాఫిక్ ఇబ్బంది అవుతుందన్నారు. సలాం ఖాన్ సర్కిల్ పెద్ద పార్క్ ముందర అసంపూర్తిగా ఉందని, నగరంలో ఎక్కడ చూసినా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. మన కార్యకర్తలు అక్కడికి వెళ్లి ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ నగరంలో ఉండే వివిధ ప్రాంతాలలో మంచినీరు పరిశుభ్రంగా రావడం లేదని అక్కడక్కడ మురుగు కాలువ నీరు కలిసి వస్తుందని సమాచారం ప్రజలు చెబుతున్నారన్నారు. మన కార్యకర్తలు అక్కడి ప్రజలతో చర్చించి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశం లో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామకష్ణ, డి.అబ్దుల్ దేశాయ్ వివిధ వార్డులలో ఉండే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు తక్షణమే రూ 20వేలు ఇవ్వాలి : కాంగ్రెస్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాబురావు, సుధాకర్‌బాబు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు భాగంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇవ్వాలని డిసిసి అధ్యక్షుడు కె. బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని స్థానిక డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కస్తూరిబా, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూళ్లలో సీట్లు పెంచాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. డిసిసి గౌరవాధ్యక్షులు ఉండవల్లి వెంకటన్న, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించండి

పాణ్యం ఎమ్మెల్యేను కోరిన ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : రైతన్న సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ,రైతు సంఘం ప్రతినిధులు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కల్లూరు మాధవి నగర్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో ఓర్వకల్ కల్లూరు మండలాల రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో జి.రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న సిఐటియు కల్లూరు మండల కార్యదర్శి మధు, సిఐటియు ఓర్వకల్ మండల నాయకులు జి శ్రీధర్ రైతు సంఘం మండల కార్యదర్శి బి.చంద్రబాబు నాయుడు, సిఐటియు ఓర్వకల్ మండల నాయకులు షాజహాన్, సుధాకర్ వ్యాకాస నాయకులు చాంద్‌బాష, సూర్యనారాయలు కలిశారు. నూతన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి నగరానికి వచ్చిన సందర్భంగా వారు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. జి. రామకృష్ణ మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన గౌరు చరిత్ర రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఓర్వకల్లు కల్లూరు మండలాలలో ఏకపక్ష పాలన సాగిందని, రైతులు తీవ్రమైన అన్యాయానికి గురయ్యారని, దేవాదాయ భూములు, ప్రభుత్వ భూములను విచ్చలవిడిగా కబ్జాలు చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సాగు,తాగునీటి సమస్యను పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. గ్రీన్‌కో కంపెనీ అవకతవకలు రైతుల నుండి తీసుకున్న భూములకు సరైన పరిహారం లేకపోవడం వీటన్నింటి పైన ఒక సమగ్రమైన విచారణ చేయించాలని ఎమ్మెల్యేను కోరారు.

పాణ్యం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎపి రైతు సంఘం నాయకులు

చిన్నారులకు పుస్తకాలు అందజేస్తున్న డాక్టర్‌శంకర్‌శర్మ, తదితరులు

చిన్మయ మిషన్ అభివృద్ధికి దాతలు సహకరించాలి

సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

చిన్మయ మిషన్ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని డాక్టర్ శంకర్ శర్మ కోరారు.ఆదివారం గురూజీ తేజోమయానంద స్వామిజీ 74వ జన్మదిన వేడుకలు కర్నూలు లోని చిన్మయ మిషన్ లో ఘనంగా నిర్వహించారు. స్వామిజీ జన్మదినం సందర్భంగా చిన్మయ మిషన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కర్నూలు ప్రముఖ వైద్యులు శంకర్ శర్మ ఆద్యాత్మిక శక్తి గురించి వివరించారు. చిన్మయ మిషన్ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని డాక్టర్ శంకర్ శర్మ కోరారు. చిన్నారులకుఆయన ఆద్యాత్మికపుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సుప్రేమానంద సరస్వతి, చాంబర్ కామర్స్ అధ్యక్షులు విజయ్ కుమార్‌రెడ్డి, కార్పొరేటర్ నాగరూరు శ్రీనివాస్, రత్నప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగరంలోని స్థానిక కొండారెడ్డి బురుజు పార్కులో టైక్వాండోలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ ను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విఆర్‌కె ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుల్లెద్దుల రామకృష్ణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్నతనం నుంచే ఆరోగ్యమే చురుకుదనంగా క్రీడలు సాధన చేయాలని, చదువుతోపాటు ప్రతి ఒక్క విద్యార్థి ఏదో క్రీడ ఎంపిక చేసుకోవాలన్నారు. రోజు సాధన చేసి విద్యార్థులు క్రీడల్లో శ్రద్ధ వహించాలని తెలియజేయడం విశాఖపట్నంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలకు ఎంపీక అయినందుకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన మాస్టర్స్‌కు ప్రోత్సహించరు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగన్న కర్నూలు జిల్లా టైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ టి.వెంకటేశ్వర్లు ఇన్‌స్పెక్టర్స్ మల్లేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్ బాబు

'సబ్‌ప్లాన్‌'ను పకడ్బందీగా అమలు చేయాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు

ప్రజాశక్తి - కౌతాళం

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టానికి దళిత గిరిజనుల జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి పకడ్బందీగా అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు కోరారు. ఆదివారం ఉరుకుంద గ్రామంలోని బస్టాండ్‌లో సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు ఎం.వీరేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చిన్న మారయ్య, జిల్లా నాయకులు రామకోటి హనుమంతు, మండల కార్యదర్శి తాయన్న మాట్లాడారు. తరాలు మారుతున్నా దళితుల జీవితాలు మాత్రం మారడం లేదని తెలిపారు. దీనికి ప్రధాన కారణం దళితులను అణిచి ఉంచిన నాటి మనువాద భావజాలం నేటికీ కొనసాగుతుండటమేనన్నారు. దళిత, గిరిజనుల సామాజిక స్థితిగతులు మారాలంటే, వారి జనాభా ప్రాతిపదికన బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కోరారు. కెవిపిఎస్‌తో కలిసి ప్రజాసంఘాలన్నీ కలుపుకొని నిర్వహించిన సుదీర్ఘ పోరాటం ఫలితంగా ఉమ్మడి రాష్ట్రంలోనే ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని సాధించుకున్నామన్నారు. సాధించిన చట్టాన్ని సైతం అమలు చేయకపోవడంతో నేటికీ దళితులు అవే కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వమైనా ప్రత్యేక శ్రద్ధతో ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. చట్టాన్ని పాలకులు అమలు చేసేలా గ్రామ గ్రామాన సంఘాన్ని బలోపేతం చేసేలా కార్యకర్తలంతా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని తెలిపారు. కెవిపిఎస్ మండల నాయకులు సులేకేరి వీరేష్, ఈర్లదిన్నె ఈరన్న, బంటుకుంట తాయప్ప, లింగాలు పాల్గొన్నారు.

ఈరన్న సన్నిధిలో తిక్కారెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

ఆలయ ప్రాంగణంలో ఉన్న తిక్కారెడ్డి

కౌతాళం మండలం ఉరుకుందలో వెలసిన శ్రీ నరసింహ (ఈరన్న) స్వామి సన్నిధిలో టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం దర్శనం చేసుకున్న ఆయనకు ఆలయ పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలలతో సన్మానించారు. దేవాలయ డిప్యూటీ కమిషనర్ వెంకటేష్, ఆలయ అధికారులతో పుణ్యక్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిడిపి కామవరం నాయకుడు గురురాజారావు కుమారుడి వివాహ రిసెప్షన్‌లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బాపురం శివ మోహన్ రెడ్డి, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోట్రేష్ గౌడ్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పు సుల్తాన్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమరనాథ్ రెడ్డి, డాక్టర్ రాజానంద్, తెలుగు యువత కోసిగి మండల అధ్యక్షులు నాడిగేని మహదేవ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు, శివప్ప గౌడ్, ఐ టిడిపి దుద్ది ఉసేని పాల్గొన్నారు.

రంగన్నకు సముచిత స్థానం

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపిలో చేరిన మాజీ కౌన్సిలర్ కల్లుభోతుల రంగన్న

టిడిపి సీనియర్ నాయకులు కల్లుభోతుల రంగన్నకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనాక్షి నాయుడు తెలిపారు. ఆదివారం ఆదోనిలోని మీనాక్షి నాయుడు గృహంలో కల్లుభోతుల రంగన్న టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. గత 40 ఏళ్లుగా టిడిపిలో రంగన్న క్రియాశీలకంగా సేవలు అందించారని తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జై భీమ్‌రావు భారత్ పార్టీ తరఫున పోటీ చేశారని చెప్పారు. ఆ పార్టీకి రాజీనామా చేసి తిరిగి టిడిపిలో చేరారని తెలిపారు. చేరిన వారిలో బసాపురం మాజీ సర్పంచి నీలకంఠ, నాయకులు విష్ణుచరణ్, రామ్ మూర్తి, రంగముని, కల్యాణ్, తాయన్న, రామాంజనేయులు, పెద్ద లక్ష్మన్న, మల్లికార్జున ఉన్నారు.

ఉపాధి వేతనాలందేనా..?

- ఏడు వారాలుగా పనులు చేస్తున్నా ఒక్క పైసా లేదు - కుటుంబాలను ఎలా పోషించుకోవాలి

- బడికి పోయే పిల్లలకు కనీసం కొత్త దుస్తులు కొనడానికి ఇబ్బందులు - ఉపాధి కూలీల ఆవేదన

ప్రజాశక్తి - చిప్పగిరి

పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

నిరుపేద కుటుంబాలకు ఉపాధి హామీ చట్టం ద్వారా పనులు కల్పించి ఆర్థిక లబ్ధి చేకూరేలా కేంద్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. రానురాను ఉపాధి హామీ బడ్జెట్‌ను తగ్గిస్తున్నారు. ప్రతేడాది తమకు వేతనాలు సరిగా రావడం లేదని ఉపాధి కూలీలు ఆవేదన చెందుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కిందిస్థాయి సిబ్బంది మాత్రం ఉపాధి కూలీలకు పనులను కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుపేద కుటుంబాలు జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల్లో వలస వెళ్తుంటాయి. వలసల నివారణకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను కల్పిస్తున్నారు. లక్ష్యం మంచిదైనా చేసిన పనులకు వేతనాలు త్వరగా రావడం లేదని కూలీలు మనోవేదన చెందుతున్నారు.

చిప్పగిరి మండలంలో ఉన్న 16 గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేసుకున్న కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. మూడు వారాలకు ఒక్కసారైనా వేతనాలు అందితే తమ జీవనం సక్రమంగా సాగుతుందని కూలీలు తెలుపుతున్నారు. తమకు కేటాయించిన కూలి రోజులు ముగుస్తున్నా వేతనాలు అందకపోతే జీవనం ఎలా కొనసాగించాలని ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలు తెరిచినా తమ పిల్లలకు దుస్తులు, నోటు పుస్తకాలు ఇప్పించలేక, ఎన్ని ఇబ్బందులున్నా అప్పు చేసి పిల్లలకు కొనిస్తున్నట్లు కూలీలు పేర్కొంటున్నారు.

వేతనాల కోసం ఎదురుచూస్తున్నాం

- రాజేశ్వరి, ఉపాధి కూలీ

ఉపాధి వేతనాల కోసం ఎదురుచూస్తున్నాం. మాకు కేటాయించిన రోజులు కూడా పూర్తి కావస్తున్నా వేతనాలు అందడం లేదు. జీవనం ఎలా కొనసాగించాలి. వేతనాలు వస్తాయి కదా అని అప్పులు చేసుకుంటున్నాం. అవి కూడా తలకు మించి భారం అవుతున్నాయి. వేతనాలను తొందరగా ఇవ్వాలి.

వేతనాలు రాకపోతే జీవనం ఎలా

- సుజాత, ఉపాధి కూలీ

ఏడు వారాలుగా ఉపాధి హామీ పనులు చేస్తున్నా ఇప్పటివరకు ఒక వారం డబ్బులు కూడా రాలేదు. ఇంటి సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు స్పందించి ఉపాధి వేతనాలను మంజూరు చేయాలి.

వేతనాలను వెంటనే మంజూరు చేయాలి

- సిపిఎం డివిజన్ నాయకులు కెపి.నారాయణస్వామి

ఆర్థిక ఇబ్బందులతో తల్లడిల్లుతున్న ఉపాధి కూలీలకు ఏడు వారాల వేతనాలను వెంటనే వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయాలి. లేకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతాం.

నియామకాలు చట్టవిరుద్ధం

- కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ నియామకాల్లో అవకతవకలు

- లక్షలు దండుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి - ఆలూరు

విద్యుత్ శాఖలో చట్టానికి విరుద్ధంగా నియామకాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ నియామకాల్లో అవకతవకలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాలు ఇప్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు లక్షలు దండుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి...

చట్టానికి విరుద్ధంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని విద్యుత్ శాఖలో గత ప్రభుత్వ హయంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఆపరేటర్స్, ఫోల్ టు ఫోల్ మరియు ఇతర విభాగాలలో సుమారు 250 పోస్టులు పైగానే ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా నియామకాలు జరిగినట్లు సమాచారం. ప్రజాప్రతినిధుల అండదండలతో అధికారులు, గుత్తే దారులు కుమ్మక్కై లక్షల రూపాయలు దండుకున్నట్లు తెలిసింది. సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకున్న సమాచారం మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ డివిజన్ల వారిగా డోన్ డివిజన్‌లో 60 పైగా పోస్టులు, నంద్యాల డివిజన్‌లో 60 పైగా, ఆదోని డివిజన్‌లో 100 పైగా, కర్నూలు రూరల్ డివిజన్‌లో 50 పైగా పోస్టులు చట్టానికి విరుద్ధంగా నియామకాలు జరిగినట్లు సమాచారం. ఇందులో విద్యార్హత లేకున్నా, పక్క రాష్ట్రంలో నివాసం ఉంటున్న వారికి మరియు సుప్రీం కోర్టుకు విరుద్ధంగా ఎస్సి వర్గీకరణ ద్వారా నియామకాలు జరిగినట్లు తెలుస్తుంది. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తూ మృతి చెందిన వారి స్థానంలో కారుణ్య నియామకాలు లేకున్నా అల్లుడిని కొడుకుగా చిత్రీకరించి ఫోల్ టు ఫోల్ పోస్టును నియమించినట్లు తెలిసింది.

వారిపై చర్యలు తీసుకోవాలి

- మైనా, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి.

నిరుద్యోగుల నుంచి రూ.లక్షలు దండుకొనేందుకు నోటిఫికేషన్ ఇవ్వకుండా చట్టానికి విరుద్ధంగా నియామకాలు చేపట్టిన అధికారులు, గుత్తేదారులపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

మాట్లాడుతున్న నగేష్ కాకుబాళ్

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఆదోని

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ సంయుక్తంగా శాంతిరామ్ హాస్పిటల్, ఆరోగ్యశ్రీ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని శిబిరం దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ తెలిపారు. ఆదివారం ఆదోనిలోని శ్రీహరళయ్య స్వామి గుడిలో నిర్వహించిన శిబిరంలో 318 మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ కంటి శుక్లానికి సంబంధించిన లెన్స్ ఉచితంగా అమర్చినట్లు చెప్పారు. అక్కడ ఆస్పత్రిలో రోగులు ఉండడానికి కావాల్సిన ఆహార, వసతి సౌకర్యాలను ఉచితంగా కల్పించి ఆదోని, నంద్యాల రానుపోను రవాణ సౌకర్యం ఉచితంగా కల్పించి ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ముఖ్య అతిథులు రాచోటి సుధాకర్, శిబిరదాత కాకుబాళ్ నగేష్, వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, మమతాశ్రీ, చెన్న బసప్ప, మిరియాల శ్రీధర్, విశ్వనాథ్, రఘు, శ్రీదేవిలు జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఆదోని పట్టణ వామ్, అవోపా అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, నాయకంటి రఘు, కోశాధికారులు డాక్టర్ రంజిత్ కుమార్, యాదగిరి, వెంకటేశ్వర్లు, సభ్యులు ప్రతాప్, ఈరన్న శెట్టి, వెంకటేష్ బాబు, లక్ష్మీనారాయణ, విశ్వనాథ్, సురేష్, మహిళా విభాగ్ అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు మమతాశ్రీ, నాయకంటి శ్రీదేవి, కోశాధికారి దండల అనూష పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

ప్రజాశక్తి - ఆదోని

పదో తరగతిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులకు ఉజ్వల మిత్ర మండలి అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఆదోనిలోని మున్సిపల్ పాఠశాలలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటరమణ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థి దశలోనే కృషి, పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహకమందించడం పట్ల అందుకున్న వారిలో మరింత పట్టుదల పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఇఒ రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బి.సత్యన్న, ఆర్థిక కార్యదర్శి స్వామినాథ్, ఉజ్వల మిత్రమండలి పూర్వపు అధ్యక్షులు ప్రహ్లాద, సభ్యులు నాగన్న, వెంకటేష్, భోజ రమేష్, కేశవ పాల్గొన్నారు.

మంత్రి టిజిని కలిసిన జనసేనికులు

ప్రజాశక్తి - నందవరం

రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్‌ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం శుభాకాంక్షలు తెలిపినట్లు జనసేన మండల నాయకులు ఎల్లప్ప పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడారు. నందవరం మండలంపై ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించారని తెలిపారు. వారికి సహకారంగా, నిరుద్యోగ సమస్యపై మంత్రిగా టిజి దృష్టి సారించాలని కోరారు. నియోజకవర్గంలో పరిశ్రమలను నెలకొల్పి మండలంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. జనసేన కార్యకర్తలు ఇర్ఫాన్, మిన్నెల్లా, ఆసిఫ్, అంజి, బంగారి, ఆదిల్ పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి - కేసు నమోదు

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం పోలీసు స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన రౌడూరులో వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడంతో గ్రామస్తులు ఉలిక్కి పడ్డారు. పోలీసులు, గ్రామస్తుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన కురువ షేకన్న కుమారుడు కురువ మాబు సుభాని ఇంట్లో ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కట్టెలతో దాడి చేసినట్లు తెలిపారు. బలంగా కొట్టడంతో తలకు తీవ్రమైన గాయాలయ్యాయని చెప్పారు. చికిత్స నిమిత్తం ఆదోని ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు వెళ్లాలని వైద్యులు సూచించడంతో కర్నూలులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆదివారం పోలీసులు తెలిపారు.



బాబుకు వినతి పత్రం ఇస్తున్న వెంకటేష్ చౌదరి

ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

- ముఖ్యమంత్రి బాబుకు వినతి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మండలం 104 బసాపురం గ్రామంలో సుమారు 35 ఏళ్లుగా నివసిస్తున్న కుటుంబాలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం అందించినట్లు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, యువ నాయకులు మారుతి నాయుడు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ కలెక్టర్ ద్వారా విచారణ చేపట్టి భూ సేకరణ చట్టం ద్వారా భూమిని సేకరించి ఆ భూమి రైతులకు పరిహారం అందించి అక్కడ నివసిస్తున్న కుటుంబాలకు ఇంటి పట్టాల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సూచించారని అన్నారు.

బెల్డోన సొసైటీ బ్యాంకు ప్రత్యేకాధికారి నియామకం

ప్రజాశక్తి - చిప్పగిరి

బెల్డోనా సొసైటీ బ్యాంకు ప్రత్యేకాధికారిగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎం.రామరాజును నియమించినట్లు బెల్డోన సొసైటీ సిఇఒ హరికృష్ణ తెలిపారు. ఆదివారం చిప్పగిరి సొసైటీ కార్యాలయంలో సిఇఒ హరికృష్ణ మాట్లాడారు. బెల్డోన సొసైటీ బ్యాంకుకు కెడిసిసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎం.రామరాజును ప్రత్యేకాధికారిగా నియమించారన్నారు. వారు ఈ రోజునే సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారన్నారు. సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోని అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని, పార్టీలకు, మతాలకతీతంగా న్యాయం చేస్తానని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు. ఆదివారం ఈద్గా సందర్శన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆదోని ఈద్గాకు రావాల్సిన నిధులుపైనా, జరగాల్సిన అభివృద్ధి పనులపైనా ఇప్పటికే మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ అబ్దుల్లాను కలిసి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. దానికి మంత్రి కూడా సానుకూలంగా స్పందిస్తూ నిధుల మంజూరుకు సహకరిస్తామన్నారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం తప్పుడు మెమోలతో జారీ చేసి ముస్లిం, మైనార్టీలను తప్పుదోవ పట్టించే విధంగా చేసిందని ఎద్దేవా చేశారు. ఆర్థిక అభివృద్ధి నిధులను ఈద్గా నిర్మించేందుకు ఖర్చు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్‌ప్లాన్ నిధులను ఈద్గా నిర్మాణం కోసం మళ్లించడం అనేది అసాధ్యమైన ప్రక్రియ అని తెలిపారు. ఈద్గా, కబరస్తాన్ అభివృద్ధి పనులు అతి త్వరలో మంత్రితో మాట్లాడి పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం తనకు రాదని, కేవలం అభివృద్ధి చేయాలనే సంకల్పం తప్ప వేరే ఉద్దేశం లేదని తెలిపారు. మైనారిటీ సామాజిక వర్గంలో బాల కార్మికులు ఎక్కువగా ఉన్నారని, వారందరినీ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. మైనారిటీ మత పెద్దలు ఖతీఫ్, జునాయ్డ్ సాహెబ్, ఖాజీ అల్తాఫ్ హుసేన్ సాహెబ్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప, భాస్కర్ రెడ్డి, ఉమ్మి సలీం, నియాజ్ అహ్మద్ ఉన్నారు.

ముస్లింలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

బైపాస్ బాధితులకు అండగా ఉంటాం

జాతీయ రహదారి బాధితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు. ఎమ్మెల్యేను కలిసి వారి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. జాతీయ రహదారి బాధితులకు అండగా ఉంటానని, ఇప్పుడే అధికారులతో మాట్లాడి ఒకవారంలోపు బాధితులందరినీ కలిపి ఒక సమావేశం ఏర్పాటు చేసి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. ఆడా అధ్యక్షులు పెద్దహరివాణం ఆదినారాయణ, బాధితులు నాగరాజు, శేషు, రంగస్వామి ఉన్నారు.

ఎన్నికైన ప్రతినిధులు

కెవిపిఎస్ మండల కమిటీ ఎన్నిక

- మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా తిమ్మన్న, చిన్నప్ప

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కెవిపిఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని కెవిపిఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా సోగనూరు తిమ్మన్న, కోటేకల్ చిన్నప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.దేవసహాయం, ఉపాధ్యక్షులు బి.కరుణాకర్ తెలిపారు. అలాగే కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులుగా ఎర్రకోట అరుణ్, కోటేకల్ లక్ష్మన్న, పెసలదిన్నె భాస్కర్, సహాయ కార్యదర్శులుగా ఏనుగబాల కుర్నెలి, సోగనూరు రాముడు, కలుగొట్ల రాజు, కోశాధికారిగా కందనాతి దేవేంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు మండల కార్యవర్గ సభ్యులుగా నాగరాజు, మల్కాపురం దేవదాస్, చార్లెస్, కోటేకల్ నరసన్న, గార్లదిన్నె పౌలు, తిమ్మాపురం మారెప్ప, దేవి బెట్ట గోవిందు, జార్జి, పెసలదిన్నె సుందర్‌రాజు, గుడేకల్ ఆనంద్, సిరాలదొడ్డి యోహాన్, కందనాతి గంగన్న, బనవాసి అర్లప్పను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులందరికీ జిల్లా కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా ఏ మూలన దళితుడికి సమస్య వచ్చినా వారికి అండగా నిలిచి పోరాడే సంఘంగా కెవిపిఎస్ మారాలని సూచించారు.

తిమ్మన్న, చిన్నప్ప

ఆలూరు అభివృద్ధికి కృషి చేయాలి

- సిపిఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆలూరు

ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆలూరు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఆలూరు అభివృద్ధికి కృషి చేయాలని సిపిఎం జిల్లా నాయకులు పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ, గోపాల్ కోరారు. ఆదివారం ఆలూరులోని జ్యోతిబసు భవన్‌లో సిపిఎం నాయకులు కెపి.నారాయణ స్వామి అధ్యక్షతన ఆలూరు, హొళగుంద, హాలహర్వి, చిప్పగిరి మండలాల పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఉదయం గోపాల్, మధ్యాహ్నం కెవి.నారాయణ వివిధ అంశాలపై వివరించారు. ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆలూరు ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. వేదవతి, నగరడోనా రిజర్వాయర్లను పూర్తి చేయాలని, ప్రభుత్వ వైద్యశాలలో అన్ని వ్యాధులకు సంబంధించిన స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జింకల పార్కును ఏర్పాటు చేసి జింకల బెడద నుంచి రైతులను కాపాడాలని తెలిపారు. ఈ డిమాండ్ల సాధన కోసం, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం కార్యకర్తలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి షాకీర్, నాయకులు వెంకటేష్, కృష్ణ, ఈరన్న, రత్నమ్మ, షేకున్ బీ, గోవర్ధన్, మైనా, నాగరాజు, విఠల్, గోపాల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోపాల్

శ్రీమఠంలో అన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో జరుగుతున్న అన్నదానానికి భక్తుల నుంచి రూ.2.25 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై మంత్రాలయం చేరుకున్న కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన జయలక్ష్మి రూ.లక్ష విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. కల్బుర్గికి చెందిన శ్రీవత్స కులకర్ణి రూ.1.25 లక్షలు ఇచ్చారని పేర్కొన్నారు. ఆగస్టు 21న జరగనున్న ఆరాధన మహోత్సవాల్లో భాగంగా మధ్యారాధన రోజు జరుగు అన్నదానానికి ఉపయోగించుకోవాలని సూచించినట్లు తెలిపారు.

ఆస్పరిలో మాట్లాడుతున్న కృష్ణ యాదవ్

ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేలకు పింఛను

- సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణయాదవ్

ప్రజాశక్తి - ఆస్పరి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఈనెల 1 నుంచి రూ.4 వేల పింఛను ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, టిడిపి మండల మాజీ కన్వీనర్ తిమ్మన్న, సొసైటీ మాజీ ఛైర్మన్ నౌనేపాటి చౌదరి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్సీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 1న కూటమి ప్రభుత్వం ఇవ్వబోయే ఎన్‌టిఆర్ భరోసా పింఛను పథకం గురించి లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. గత ప్రభుత్వంలాగా విడతలవారీగా కాకుండా ఒకేసారి రూ.4 వేలు పింఛను ఇస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ నుంచి జులై నెల కలిపి మొత్తం రూ.7 వేలు పింఛను ఇంటి వద్దకే సచివాలయ ఉద్యోగుల ద్వారా అందిస్తారని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, హనుమంతు రెడ్డి, గోవిందు, సుదర్శన్, మల్లికార్జున, రఘు, వీరేష్, సంజన్న, ఆచారి పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి సీనియర్ నాయకులు తిమ్మన్న, బిజెపి తాలూకా ఇన్‌ఛార్జీ వెంకట రాముడు, ఎస్సీ సెల్ జిల్లా మాజీ కార్యదర్శి సంజప్ప, జనసేన మండల అధ్యక్షులు అరవింద్ తెలిపారు. టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక గాంధీ పార్కులో సమావేశం నిర్వహించారు. నాయకులు నాగేంద్ర, మహేష్, సతీష్, యుగంధర్, రాఘవేంద్ర, ఈశ్వర్, నాగన్న, గిరి, విశ్వనాథ్ పాల్గొన్నారు. **దేవనకొండ**లోని టిడిపి కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. **ఆదోని**లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి, ఆదోని మాజీ ఇన్‌ఛార్జీ కృష్ణమ్మ మాట్లాడారు. రాష్ట్రంలో సామాజిక భద్రత పింఛన్లను ప్రవేశపెట్టింది టిడిపినేనని తెలిపారు. 2014 జూన్ 8న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పింఛన్లను రూ.1,000కి పెంచారని గుర్తు చేశారు. అదే తరహాలోనే రూ.3 వేలు ఇస్తున్న పింఛన్‌ను రూ.4 వేలరకు పెంచి ఇస్తున్నట్లు చెప్పారు.

దేవనకొండలో మాట్లాడుతున్న విజయభాస్కర్ గౌడ్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

డాక్టర్స్ డే
ప్రత్యేక అనుబంధం
సోమవారం 01 జులై 2024

వైద్యుడే ప్రాణదాత...

- కరోనా కాలంలోనూ ముందుండి పోరాటం
- నేడు వైద్యుల దినోత్సవం

తల్లిదండ్రులు జన్మనిస్తే పునర్జన్మకు ఇచ్చేది వైద్యుడే. ప్రపంచాన్ని కరోనా మహమ్మారి వణికించినా వారు ముందుండి పోరాటం సాగించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఎనలేని సేవలు అందించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

డాక్టర్ బిసి రాయ్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న కరోనా వైరస్‌పై వైద్యులే ముందుండి పోరాటం చేశారు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి లక్షలాది మంది ప్రాణాలను కాపాడారు. తమ ప్రాణాలను అడ్డుగా పెట్టి అనారోగ్యం పాలవుతామని తెలిసినా ప్రజలకు వైద్యం (మిగతా 2లో..)

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
కామెర్లకు నాటువైద్యం... జీవితానికే ప్రమాదం
ఆధునిక పద్ధతుల ద్వారా సునాయాసంగా కామెర్ల వ్యాధి నివారణకు డా॥ బి.శంకరశర్మను సంప్రదించండి.
కామెర్లకు అల్లోపతి వైద్యం లేదన్న అపోహను వదులుకోండి. నాటుమందులు వాడి రోగం ముదిరిపోయిన తరువాత సంప్రదిస్తే ప్రయోజనం అంతంత మాత్రమేనని మరువకండి.
పైత్యరసనాళము (BILE DUCT) రాళ్ళు (Stones), Cholangitis, గడ్డలకు (క్యాన్సర్), క్లోమగ్రంథి (Chronic Pancreatitis) etc., జబ్బులకు ERCP పరీక్ష మరియు చికిత్స చేయగల నిపుణులు
రాష్ట్ర గవర్నచే గోల్డ్‌మెడల్ పొందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, లివర్ స్పెషలిస్ట్ డా॥బి.శంకరశర్మ గారి ఆధ్వర్యంలో అందరికి అందుబాటులో "పసిరికలు ఏకారణంగా వచ్చాయో నిర్ధారించి శాస్త్రీయ పద్ధతులలో ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేకుండా వాటిని పూర్తిగా తగ్గించగలిగే " ఆధునిక వైద్య సేవలు అందుతున్నాయన్న విషయం విస్మరించకండి.

పసిరికలు లక్షణాలు :
- కళ్లు పచ్చగా ఉండటం.
- మూత్రం పచ్చగా రావడం.
- ఆకలి మందగించడం.
- ఒంటిమీద దురదలు
- మలము తెల్లగా రావడం.



పసిరికలు రావడానికి కారణం :
- (A,B,C,D,E) వైరస్‌లు.
- మలేరియా.
- లివర్‌లో చీము, గడ్డలు.
- పైత్యరసనాళాల్లో రాళ్లు.
- కొన్ని మాత్రలు.
- ఆల్కహాలు మొ॥ వాటి వల్ల పసిరికలు రావచ్చు.

డా॥బి.శంకర్ శర్మ
M.D., D.Ch., DM (Gastro)
గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ & లివర్ స్పెషలిస్ట్
ప్లాట్ నెం. : 92, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ఫోన్ : 232567, 325605 (C), 229517 (R), సెల్ : 98486 26288

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
SEVEN HILS
MULTI SPECIALITY HOSPITAL
Critical Care & Emergency
ప్రతాప్ థియేటర్ ఎదురుగా, బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల.
సెల్ : 08514-243585, 9133210011, 9652909099, 8099999828
- బి.పి. షుగర్, ఫైగ్రేన్స్
- గుండె సంబంధిత
- లివర్, పక్షవాతం
- దీర్ఘకాలిక జ్వరం
- ఊపిరితిత్తుల సంబంధిత
- ఫిట్స్ (మూర్ఛరోగం)
- విషజ్వరాలు (డెంగ్యు)
- కిడ్నీ సంబంధిత
- పాముకాటు

అత్యవసర కేసులు అన్నివేళలా చూడబడును
మా ప్రత్యేక విభాగాలు :
జనరల్ మెడిసిన్
- కిడ్నీ సెంటర్ (యూరాలజి & నెఫ్రాలజి)
- సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి
- గైనకాలజి
- ENT విభాగము
- ఆరోగ్య శ్రీ సౌరకర్యం.
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు EHS
- ఇన్సురెన్స్ Insurance
- ఫీజు రియంబర్స్ మెంట్ సౌకర్యం కలదు
APTRANSCO
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, వైద్య విద్యార్థులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు...
నాణ్యమైన మరియు నమ్మకమైన వైద్యానికి చిరునామా....
డా॥ జి.విజయ్ కుమార్
MBBS, MD (GEN. MEDICINE)
బి.పి., షుగర్ & గుండె వ్యాధి నిపుణులు
డా॥ బోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి
MBBS, DNB (GEN.MEDICINE)
బి.పి., షుగర్ & గుండె వ్యాధి నిపుణులు
డా॥ కె.క్రాంతి కిరణ్
M.B.B.S.(OSMANIA), MS ORTHO, KMC(WARANGAL) FIJR, FIAS
ఎముకలు, కీళ్ళు, వెన్నుముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు
మోకాళ్ళ కీళ్ళ మార్పిడి, తుంటి కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స వైద్య నిపుణులు

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
భరత్ హాస్పిటల్

డోర్ నెం.87/1108-ఎ-1, న్యూ బాలాజి నగర్, శకుంతల కళ్యాణ మండపం వెనుక, నంద్యాల రోడ్, కర్నూలు - 2.
ఫోన్ : 08518-231233 సెల్ : 9704221123.
వేళలు : ఉ॥ 9 గం॥ నుండి 2 గం॥ వరకు.
సా॥ 5 గం॥ నుండి 9 గం॥ వరకు. ఆదివారం సెలవు
వైద్యులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

మా వద్ద లభించే సేవలు :
- షుగర్ / డయాబెటిస్.
- థైరాయిడ్ సమస్యలు.
- అధిక బరువు (ఒబేసిటి).
- కొలెస్ట్రాల్ సమస్యలు.
- ఎముకల బలహీనత (ఆస్టియోపోరోసిస్)
- సంతానలేమి.
- అవాంఛిత రోమాలు, మొటిమలు.
- అండాశయంలో నీటి బుడగలు (PCOD)
- పిల్లలు ఎత్తు పెరగకపోవడం.
- మగ వారిలో రొమ్ము వాపు. అంగ స్థంభన సమస్యలు.

డయాబెటిస్ (షుగర్) టెస్టింగ్ పరికరము

డా॥ భరత్.బి
M.D; D.M. Endocrinology
Ex. Asst. Professor, SVIMS, Tirupati
షుగర్, థైరాయిడ్, ఒబెసిటీ, హార్మోన్ వ్యాధుల సూపర్ స్పెషలిస్ట్

మా వద్ద గల అత్యాధునిక పరికరాలు
బోన్ మినరల్ డెన్సిటి టెస్టింగ్ CLIA హార్మోనల్ అనలైజర్ HBA1C ఆటో అనలైజర్
ఎలక్ట్రోలైట్స్ ఆటోమాటిక్ బయోకెమి స్ట్రీ అనలైజర్ ఆటోమాటిక్ హార్మోనల్ అనలైజర్
ఎముకల యొక్క సాంద్రత సమస్యలు స్కాన్ ద్వారా నిర్ధారించి ట్రీట్‌మెంట్ సదుపాయం కలదు.
ఊబకాయము & అధిక బరువు సమస్యలు స్కాన్ ద్వారా నిర్ధారించి ట్రిట్ మెంట్ సదుపాయం కలదు.
DIABETES, ENDOCRINOLOGY & OBESITY CENTER

జర్మని ఇంపోర్టెడ్ (Orteli catarrhex 3) ఫ్యాకో మిషన్ ద్వారా కోత లేకుండా. సూది లేకుండా, మత్తు లేకుండా కంటి శుక్లం ఆపరేషన్ చేయబడును.
గ్లకోమా - Fields Test చేసి ట్రీట్మెంట్ చేయబడును.
డయాబెటిక్ రెటినోపతి - ట్రీట్‌మెంట్ ఇవ్వబడును.
CONTACT LENS ఇవ్వబడును.
కార్నియ కు సంబందించిన సమస్యలు చూడబడును.
చిన్న పిలల్ల కంటి సమస్యలు చూడబడును.

డా॥ కె.స్వాతి,
M.S., Ophthal
ప్రముఖ కంటి వైద్య నిపుణులు
Asst. Prof. GGH
ప్రాంతీయ కంటి వైద్యశాల, కర్నూలు
Phaco Surgeon,
Fellow Ship IOL Surgery, Gujarath.
Sarojini Devi Eye Hospital, Hyd.
Ex asst prof SVIMS, Tirupathi

హాస్పిటల్ యందు సదుపాయలు :
విశాలమైన ఆపరేషన్ థియేటర్ గది.
విశాలమైన వార్డు సదుపాయము.
Auto Refractometers తో కంటి పరీక్ష.
డయాబెటిక్ రెటినోపతి పరీక్ష.
ఆరోగ్య శ్రీ, EHS, JHS సదుపాయం కలదు.
ప్రముఖ ఇన్సురెన్సు కంపెనీ ద్వారా వైద్య సదుపాయం ఇవ్వబడును.
గత 10 సం॥ అనుభవం కలిగిన కొన్ని వేల కంటి ఆపరేషన్లు చేసిన అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో.

వైద్యుడే ప్రాణదాత...

(మొదటి పేజీ తరువాయి..) అందించారు. పీపీఈ కిట్లతో ఒళ్లంతా ఉక్కిపోతున్నా..మాస్కులతో ముఖం కమిలిపోతున్నా.. శానిటైజర్లతో చేతులు ఒరిసిపోతున్నా..తమ వృత్తిపట్ల అంకితభావంతో కరోనా రోగులకు వైద్యం అందించి చిరునవ్వుతో ఇంటికి పంపారు. కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత జీవితంలో కీలక పాత్ర పోషించేది వైద్యుడే. కరోనా వైరస్ ప్రపంచాన్నే తన గుప్పిట బంధించి మానవాళి మనుగడకే పెనుసవాల్ విసిరింది. ఈ మహమ్మారి నుంచి రక్షించేందుకు ఆరోగ్య యంత్రాంగం పగలు రాత్రీ తేడా లేకుండా కష్టపడింది. ఈ పోరాటంలో పలువురు వైద్యులు సమిధలయ్యారు. రోగికి ప్రమాదకరంగా ఉంటే ఏ సమయమైనా ఆస్పత్రికి చేరుకొని చికిత్స అందించాలనే తపనతో ఉంటారు.

డాక్టర్ బీసీ రాయ్ అందించిన వైద్య సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయన పుట్టిన రోజైన జులై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది. 1882 జులై 1న పాట్నా జిల్లాలోని బంకింపూర్‌లో ప్రకాశ్ చంద్ర, అఘోర్ కామినిదేవి దంపతులకు జన్మించిన బిసి రాయ్ కలకత్తా మెడికల్ కాలేజీలో వైద్య విద్య అభ్యసించారు. ఆ తర్వాత ఉన్నత విద్య కోసం ఇంగ్లండ్‌లోని సెంట్ బెర్త్ లోమా కళాశాలలో చేరారు. 1911 సంవత్సరంలో భారతదేశానికి తిరిగివచ్చి కలకత్తా వైద్య కళాశాలలో అధ్యాపకునిగా చేరారు. పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా పనిచేసిన బీదాన్ చంద్ర రాయ్ అనేక వైద్య సంస్థల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. జాధవ్‌పూర్ టీబీ ఆస్పత్రి, చిత్తరంజన్ సేవా సదన్, కమలా నెహ్రూ మెమోరియల్ ఆస్పత్రి, విక్టోరియా ఇన్‌స్టిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ ఆస్పత్రి, చిత్తరంజన్ సేవా సదన్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ తదతర ప్రతిష్టాత్మక సంస్థలన్నీ ఆయన హయాంలో పురుడు పోసుకున్నవే. మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్‌లో శిక్షణ ఇప్పించడానికి ఆయన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. కలకత్తా నగరానికి మేయర్(1931-33)గానూ బిధాన్ రాయ్ పనిచేశారు. స్థానిక పరిపాలనలో కీలక సంస్కరణలు తీసుకొచ్చారు. కలకత్తా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్(1942-44)గా, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఛైర్మన్(1939)గా, ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గానూ ఆయన విశేష సేవలు అందించారు. 1882 జులై 1న జన్మించిన బిధాన్ రాయ్ 1962లో అదే రోజున (జులై 1) మరణించడం గమనార్హం. 1962 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న వరించింది. బీసీ రాయ్ వైద్య రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షునిగా వ్యవహరించారు.

వైద్యులు నిస్వార్థంగా పని చేయాలి

- నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైద్యులు నిస్వార్థంగా పని చేస్తూ జిల్లాను వ్యాధి రహిత జిల్లాగా మార్చాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. నేడు సోమవారం డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. వైద్యులు తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహిస్తూనే వైద్య వృత్తిని పవిత్రంగా భావిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వ్యాధులు, జబ్బుల పట్ల ప్రజలలో అవగాహన కల్పిస్తూ వారు ఆరోగ్యంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత వైద్యులపైన ఉందన్నారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్ కాబట్టి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలన్నారు. ప్రజలకు పలు ఆరోగ్య సూత్రాలు వివరిస్తూ, సూచనలు, సలహాలు ఇవ్వడం తోపాటు మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

కామెర్ల వ్యాధి లక్షణాలు.. చికిత్స విధానం

- డాక్టర్ ఎన్.సంజీవ్ కుమార్

డాక్టర్ ఎన్.సంజీవ్ కుమార్

'పచ్చకామెర్లు(జాండీస్) రక్తంలో బిలిరుబిన్ స్థాయిని పెరిగినప్పుడు చర్మం, కనుగుడ్లు, మ్యూకస్ మెంబ్రేనులు పసుపుపచ్చ రంగు తగలడాన్ని పచ్చకామెర్లు అంటారు. ఈ లక్షణాలు కంటికి స్పష్టంగా కనిపించాలంటే ప్లాస్మాలోని బిలిరూబిన్ గాఢత సాధారణ విలువ 0.5 మీ.గ్రా/డ.లీ కంటే మూడు రెట్లు (1.5మీ.గ్రా/డై.లీ) పైగా ఉండాలి. మన శరీరంలో హిమోగ్లోబిన్‌లోని హిమ్ పదార్థం ఎస్ప్లీన్‌లో శిథిలమైపోయి బిలిరూబిన్, బైలివర్డిన్ అనే పసుపు రంగు వ్యర్థ పదార్థాలుగా మారిపోతుంది. శరీరంలో ఈ పసుపు రంగు పదార్థాలు పేరుకుపోవడాన్ని కామెర్లుగా అభివర్ణించవచ్చు' అని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజీ డాక్టర్ ఎన్.సంజీవ్ కుమార్ తెలిపారు. కామెర్ల వ్యాధి లక్షణాలు, చికిత్స విధానం గురించి ఆయన పలు విషయాలు వెల్లడించారు. ఆయన మాటల్లోనే..

కామెర్ల వ్యాధి రావడానికి కారణాలు

1. హిమోలైటెక్ ఎనీమియా (ఎర్ర రక్త కణాలు ఎక్కువగా శిథిలమైనప్పుడు)
2. కాలేయం పాడైనప్పుడు
3. కాలేయం నుంచి పేగుల్లోకి తీసుకొని వెళ్లే కాలేయ వాహికలో అంతరాయం ఏర్పడినప్పుడు

ఈ మూడింటిలో ప్రధానంగా కాలేయం పాడవడం ప్రధాన కారణం... వాటి కారణాలు

1. వైరస్(హెపటైటిస్ ఏ, బి, సి, డి, ఇ) ఏ, ఇ వైరస్‌లు కలుషిత ఆహారం, నీరు ద్వారా, బి, సి వైరస్‌లు కలుషిత లాలాజలం, రక్తం, వీర్యం ద్వారా ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తాయి.
2. దీర్ఘకాలం పాటు ఆల్కహాల్(మద్యం) తీసుకున్న వారిలో కాలేయం దెబ్బతినే అవకాశం ఎక్కువ
3. కాలేయం క్యాన్సర్లు



4. కాలేయ వాహికలో అంతరాయం.

ఇతర కారణాలు : వైరల్ జ్వరాలు, నాటు మందులు వాడటం, కొన్ని రకాల టాబ్లెట్స్ వాడడం వలన.

లక్షణాలు : కళ్ళు పచ్చబడటం, మూత్రం పసుపు రంగులోకి మారడం, బూడిద రంగు మలం, జ్వరం, ఒళ్ళు నొప్పులు, ఆకలి తగ్గడం, దురదలు, వాంతులు.

నిర్ధారణ : లివర్ ఫంక్షన్ టెస్ట్, అల్ట్రా సౌండ్ పరీక్షల్లో గుర్తించవచ్చు, అవసరమైతే ఎండోస్కోపీ వంటి పరీక్షలు.

చికిత్స : ప్రారంభ దశలో మందులలో చికిత్స, కాలేయం పూర్తిగా పాడైనప్పుడు కాలేయ మార్పిడి ఆపరేషన్ అవసరం అవుతుంది, కాలేయ వాహికలో అంతరాయం కలిగినప్పుడు శస్త్ర చికిత్స అవసరం. రాళ్లు ఉన్నప్పుడు ఎండోస్కోపీ విధానంలో, క్యాన్సర్ ఉన్నప్పుడు సర్జరీ చేయడం. ఇప్పుడు ప్రభుత్వ హాస్పిటల్లో హెపటైటిస్ బిసికు మందులు ఉచితంగా ఇస్తున్నారు.

జాగ్రత్తలు : మద్యానికి దూరంగా ఉండాలి. వ్యక్తిగత శుభ్రత పాటించాలి. కలుషిత నీరు, ఆహారానికి దూరంగా ఉంటే రక్షణ పొందవచ్చు. హెపటైటిస్ నివారణకు టీకాలు తీసుకోవాలి. నాటు మందులను వాడి రోగాన్ని అరికట్టలేమని గుర్తు పెట్టుకోవాలి.

- సన్రిత్ గ్యాస్ట్రో అండ్ హెల్త్ కేర్
- డాక్టర్ ఎన్.సంజీవ్ కుమార్, ఎంబిబిఎస్., ఎండి., డిఎం, గ్యాస్ట్రోఎంటరాలజీ.

డయాబెటీస్ లక్షణాలు, కారణాలు, రోగ నిర్ధారణ, చికిత్స

- డాక్టర్ బి.అమ్రిత సాయి

డాక్టర్ బి.అమ్రిత సాయి

డయాబెటిస్ అనేది అక్యూట్ (కొద్దిపాటి కాలం) లేదా దీర్ఘకాలికంగా వచ్చే వంశపారంపర్య లేదా స్వీయ అభివృద్ధి వ్యాధి. డయాబెటిస్ అనే పదం ప్రాచీన గ్రీస్ నాటిది. దాని అర్థం 'గుండా వెళ్ళు'. 'మెల్లిటస్' అనేది లాటిన్ పేరు. దాని అర్థం 'తేనె లేదా తీపి'గా చెప్తారు. కావున డయాబెటిస్ మెల్లిటస్ అంటే మూత్రంలో గ్లూకోజ్ మోతాదు పెరగడం ద్వారా ఏర్పడే పరిస్థితి. డయాబెటిస్ మెల్లిటస్ అనేది హైపర్గ్లైసీమియా (రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం) ద్వారా వర్గీకరించబడిన జీవక్రియ రుగ్మతల సమితి. శరీరంలో ఇన్సులిన్ స్రావం తగ్గడం, బలహీనమైన గ్లూకోజ్ వినియోగం, గ్లూకోజ్ ఉత్పత్తి పెరగడం వల్ల హైపర్గ్లైసీమియా సంభవిస్తుంది. ఇవన్నీ డయాబెటిస్ మెల్లిటస్‌కు మూలకారకాలు. జన్యు, పర్యావరణ కారకాలు కూడా వివిధ డయాబెటిస్ మెల్లిటస్ రూపాలకు కారణమవుతాయి.

డయాబెటిస్ మెల్లిటస్ రకాలు :

1. టైప్ 1 డయాబెటిస్ మెల్లిటస్
2. టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్
3. గర్భధారణ మధుమేహం
4. వారసత్వంగా పొందిన లోపాలు (బీటా సెల్ అభివృద్ధి, ఇన్సులిన్ చర్య అసాధారణతలు)
5. ట్రాన్సియెంట్ నియోనాటల్
6. డయాబెటిస్ మెల్లిటస్
7. ఎండోక్రైనోపతి
8. డయాబెటిస్ మెల్లిటస్ అనుబంధిత అంటువ్యాధులు
9. ఔషధ ప్రేరేపిత మధుమేహం
10. రోగ నిరోధక - మధ్యవర్తిత్వ మధుమేహం
11. ఇతర వారసత్వ వ్యాధులు

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO), నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సిడి) నివేదిక ప్రకారం, 2019లో ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు సంబంధించిన టాప్-10 ప్రధాన కారణాలలో డయాబెటిస్ మెల్లిటస్ తొమ్మిదవ స్థానంలో ఉంది.

ప్యాంక్రియాస్‌లో, స్వయం ప్రతిరక్షక ప్రతిస్పందన (తెలియకుండా రోగ నిరోధక వ్యవస్థ స్వంత కణాలపై దాడి చేయడం) వల్ల బీటా కణాలకు నష్టం జరుగుతుంది. తద్వారా శరీరంలోని బీటా కణాలు దెబ్బతినడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు తీవ్రంగా పడిపోతాయి. ఇది ఫలితంగా టైప్-1 డయాబెటిస్‌కు దారి తీస్తుంది. టైప్-2 డయాబెటిస్‌లో ఇన్సులిన్ స్థాయిలు, కండరాల కణాలతో ఇన్సులిన్ ప్రతి స్పందన మధ్య మార్పు వల్ల ఇన్సులిన్ నిరోధకత వస్తుంది. ఇన్సులిన్ నిరోధకత సంక్లిష్టమైనది. అయినప్పటికీ ఇది పెరిగిన శరీర బరువు, వయసు పెరుగుదల వల్ల కూడా వస్తుంది.

డయాబెటిస్ మెల్లిటస్ లక్షణాలు :

తరచుగా మూత్ర విసర్జన చేయడం.
కీటోన్యూరియా (మూత్రంలో కీటోన్ స్థాయిలు ఎక్కువగా ఉండటం).
మానసిక స్థితిలో మార్పు.
కళ్ళు మసకగా కనబడడం.
బరువు తగ్గడం.
బలహీనతగా ఉండడం.
ఎక్కువగా దాహం కలగడం.
పుండ్లు నెమ్మదిగా నయం అవడం.

డయాబెటిస్ మెల్లిటస్ ప్రమాద కారకాలు :

వారసత్వంగా వచ్చిన ఆటో ఆంటిబాడీస్ (కుటుంబం, తల్లిదండ్రులలో ఆటో-యాంటీబాడీస్) ఉండటం వల్ల, టైప్ 1 డయాబెటిస్ మెల్లిటస్ (మధుమేహం) వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.
అధిక బరువు (బాడీ మాస్ ఇండెక్స్>25 కేజీ/మీ) లేదా ఊబకాయం (బాడీ మాస్ ఇండెక్స్> 30 కేజీ/మీ) ఉండటం, టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ (మధుమేహం), గర్భధారణ అనేవి మధుమేహానికి ప్రధాన కారకాలు.
కుటుంబ వైద్య చరిత్రలో (టైప్-1, టైప్-2) డయాబెటిస్ మెల్లిటస్ కలిగి ఉండటం.
తక్కువ శారీరక శ్రమ చేసే వాళ్లు.
పూర్వ గర్భధారణ సమయంలో మధుమేహం కలిగి ఉన్న వారు.
పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ ఉనికి అనేది గర్భధారణ మధుమేహానికి ప్రమాద కారకంగా ఉంటుంది. 4 కిలోగ్రాముల కంటే ఎక్కువ బరువున్న బిడ్డకు జన్మనివ్వడం.

- డాక్టర్ బి.అమ్రిత సాయి
ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసిన్, డిప్లొమా ఇన్ డయబెటాలజీ.

మూర్ఛతో జాగ్రత్త

- ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ హేమంత్ కుమార్

డాక్టర్ హేమంత్ కుమార్

'మూర్ఛ రోగం పట్ల జాగ్రత్తగా ఉండాలి. బస్సులోనో, రైలులోనో, మార్కెట్లోనో జనం మధ్య ఉన్నప్పుడు ఉన్నట్టుండి స్పృహ తప్పి పడిపోయి కొన్ని నిమిషాలపాటు అపస్మారక స్థితికి చేరుకుంటారు. ఆ తర్వాత అలసిపోయినట్టు కనిపిస్తారు. ఈ పరిస్థితిని తేలిగ్గా తీసుకోవద్దు. ఇది మూర్ఛ రోగం (ఎపిలెప్సీ) కావచ్చు. ఇది ఆరోగ్య పరంగా తీవ్రమైన పరిస్థితి. వైద్యం తప్పనిసరి' అని ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ హేమంత్ కుమార్ తెలిపారు. మూర్ఛ రోగం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఆయన మాటల్లోనే..

ఎపిలెప్సీ, మూర్ఛరోగం నాడులకు సంబంధించిన రుగ్మత. ఇది ప్రపంచ వ్యాప్తంగా సుమారు 5 కోట్ల మందిని ప్రభావితం చేస్తున్నదని అంచనా. వీరిలో 10 నుంచి 20 శాతం మంది భారతదేశంలో ఉంటారు. మూర్ఛ రోగుల్లో మెదడులో విద్యుత్ ప్రసారం మోతాదుకు మించి ఉంటుంది. దీని వల్ల స్పృహ తప్పడం, అసాధారణమైన ప్రవర్తన, ఉద్రేకం, కొన్నిసార్లు తెలివి కోల్పోవడం జరుగుతుంది. శరీరం స్పృహ తప్పిన కారణంగా కొంతమందికి కొన్ని సెకండ్ల పాటు అంతా శూన్యంగా అనిపిస్తుంది. ఇంకొంత మందిలో కాళ్ళు, చేతుల కండరాలు మళ్లీ మళ్లీ సంకోచిస్తాయి. ఈ పరిస్థితి ఒక్కసారి వస్తే మాత్రం మూర్ఛకు సంకేతం కాదు. 24 గంటల సమయంలో ఇలా రెండుసార్లు అసంకల్పితంగా తలెత్తితే మాత్రం ఎపిలెప్సీ నిర్ధారణ చేయించుకోవాల్సిందే. ఎవరైనా స్పృహ తప్పి పడిపోయినప్పుడు పరిసరాల్లో ఏం జరుగుతున్నది తెలియదు. శరీర ప్రతి స్పందనలు సరిగ్గా ఉండవు. ఇక మూర్ఛ రోగం ఉన్న వారికి అలా జరిగినట్టు కూడా వారు గుర్తించలేరు. మూర్ఛకు ముందు, ఎలాంటి హెచ్చరికలూ ఉండవు. కానీ మూర్ఛ తగ్గిన వెంటనే రోగి పూర్తిగా మామూలుగా అయిపోతాడు. మెదడు అసాధారణంగా మారిపోయే పరిస్థితిని బట్టి స్పృహ తప్పిపోవడాన్ని వర్గీకరిస్తారు. తొందరగా గుర్తిస్తే వీటిని అదుపులో ఉంచుకోవడం సాధ్యమే. మూర్ఛను నియంత్రించుకోవడానికి 10 సూత్రాలను తెలుసుకోవాలి.

1. ఎపిలెప్సీ అనేది చాలావరకు నియంత్రించుకోగల సమస్య.

2. ఇది మానసిక అనారోగ్యం కానేకాదు.
3. ఒకవేళ మూర్ఛ వస్తే ఆ ప్రభావం శరీరం మీద ఎలా ఉందో ఓ చోట రాసిపెట్టుకోవాలి. ఈ లక్షణాలు చికిత్సలో పనిచేస్తాయి.
4. తొలిదశలో చికిత్స అన్నివిధాలా ఉత్తమం.
5. డాక్టర్ సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి.
6. చికిత్స సాధారణంగా 2 నుంచి 5 ఏండ్లపాటు ఉంటుంది.
7. ఎపిలెప్సీ రోగికి ఏ విధమైన ఆహార పరిమితులూ ఉండవు. తగినంత నిద్ర తప్పనిసరి.
8. ఇతరుల్లా చదవడం, పనిచేయడం, ఉల్లాసంగా బతికేయడం సాధ్యమే.
9. ఎపిలెప్సీ ఉన్న మహిళలు పెండ్లి చేసుకోవచ్చు. పిల్లల్ని కనొచ్చు.
10. ఆస్తమా, తలనొప్పికి చికిత్స తీసుకున్నట్టే ఎపిలెప్సీకి కూడా వైద్యం చేయించుకోవచ్చు.

ఎపిలెప్సీ రోగులపట్ల మరీ జాగ్రత్త వద్దు. అలాగని అపోహలతో వారిని విడిగా ఉంచడమూ చేయవద్దు. అన్నిటికీ మించి పిల్లల్లో ఎపిలెప్సీ సాధారణంగా కనిపిస్తూ ఉంటుంది. దీనిని ఇతర లక్షణాలతో పోల్చుకుని అపోహలకు పోవద్దు. మంచి వైద్యం అందిస్తే పిల్లలు చురుకైన బాల్యాన్ని ఆస్వాదించగలరు. ఇక ఎపిలెప్సీ ప్రభావం కూడా ఒక్కొక్కరి మీద ఒక్కోలా ఉంటుంది. కాబట్టి, ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి' అని ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ హేమంత్ కుమార్ పేర్కొన్నారు.

- డాక్టర్ హేమంత్ కుమార్,
ప్రముఖ న్యూరాలజిస్టు.

కిడ్నీ సమస్యలను గుర్తించడమెలా..? తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

డాక్టర్ కె.భార్గవ వర్ధన రెడ్డి



ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

భారత్‌లో ప్రతి ఏడుగురిలో ఒకరు మూత్రపిండాల వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. గత రెండు దశాబ్దాలలో మూత్ర పిండాల సంబంధిత రోగులు రెట్టింపు అయ్యారు. దేశంలో కిడ్నీ మార్పిడి అవసరమైన వారు రెండు లక్షలు ఉండగా, ప్రతి సంవత్సరం కేవలం 12 వేల మూత్ర పిండ మార్పిడులు అవుతున్నాయి. ఈ లెక్కలన్నీ మూత్ర పిండాల ఆరోగ్య సమస్య తీవ్రతను తెలియజేస్తాయి. అయితే ఈ కిడ్నీ వ్యాధి సమస్య తగ్గించడం కోసం, వ్యాధికి గల కారణాలు, తీవ్రత తగ్గించడానికి అవసరమైన అవగాహన గురించి ఇప్పుడు చూద్దాం.

కిడ్నీ సమస్యలకు ముఖ్య కారణం అదుపులో లేని మధుమేహం. అది కాక, అధిక రక్తపోటు, కొన్ని సార్లు బిపి తగ్గిపోవడం వల్ల, ఎన్నో ఇతర ఇన్ఫెక్షన్లు (డెంగూ, మలేరియా, హెచ్ఐవి, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు), మూత్ర పిండాల రాళ్ళు, కొన్ని రకాల మందుల (నొప్పి తగ్గడానికి వాడే మాత్రలు, స్టెరాయిడ్ మాత్రలు, కొన్ని యాంటీబయాటిక్స్) వల్ల ఈ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా, మోతాదు తెలియని వాళ్ళు ఇచ్చే పసరు మందులు, చెట్ల మందుల వల్ల, కొన్ని సార్లు జన్యుపరమైన సమస్యల కారణంగా, లూపస్ (SLE) వంటి కొన్ని స్వయం ప్రతిరక్షక వ్యాధులు (మహిళల్లో అధికంగా) మూత్ర పిండాలు పాడవడానికి కారణం అవ్వవచ్చును.

కిడ్నీ సమస్యల లక్షణాలు ఏంటి?

లక్షణాలు అనేవి మొదట వ్యాధికి కారణాన్ని బట్టి ఉండవచ్చును. దీర్ఘ కాలిక జబ్బుల వల్ల మూత్ర పిండాలు పాడై ఉంటే, ముందుగా మొహం వాపు, తరవాత కాళ్ళ, శరీరం అంతా వాపు రావొచ్చు. మూత్రం సరిగ్గా రాకపోవడం, నడిస్తే ఆయాసం రావడం, పడుకుంటే ఆయాసం రావడం సాధారణంగా ఉంటాయి. ఒకవేళ మూత్ర పిండాలు దెబ్బ తినడానికి రాళ్ళ కారణం అయితే, నడుములో నొప్పి, అక్కడి నుంచి గజ్జల్లోకి రావడం, చలి జ్వరం, మూత్రంలో మంట వంటి లక్షణాలతో ప్రారంభం అవ్వచ్చు. ఇతర ఏవైనా ఇన్ఫెక్షన్ల వల్ల మూత్ర పిండాలు పాడై ఉంటే వాటికి సంబంధించిన వ్యాధి లక్షణాలు లేక నొప్పి మాత్రలు, స్టెరాయిడ్ వంటి మందులు అధికంగా వాడటం వల్ల జరిగి ఉంటే, రోగికి వాపులు ఏమీ లేకుండా, మూత్రం మామూలుగానే వస్తూ, ఏకంగా ఆయాసంతో రోగి వైద్యులను సంప్రదించే అవకాశం ఉంది.

పర్యవసానాలు ఎలా ఉంటాయి?

ఒంట్లో రక్త కణాలు తయారవ్వడానికి అవసరమైన ఒక ముఖ్యమైన హార్మోన్ (ఎరిథ్రోపోయిటిన్) మూత్ర పిండాలలో ఉత్పత్తి అవుతుంది. అందుకే మూత్ర పిండాలు పాడైన వారికి హీమోగ్లోబిన్ తగ్గిపోతుంది. దానితో రక్తహీనత, అందువల్ల ఆయాసం, నీరసం, అలసట వంటి లక్షణాలు కలగవచ్చు. అలాగే మన శరీరంలోని కండరాలు, ఎముకలు బలంగా ఉండటానికి ఎంతో అవసరమైన విటమిన్ డి మొదలగునవి మూత్రపిండాలలో ఉత్పత్తి అవుతాయి. అందుకే విటమిన్ డి తగ్గిపోవడం వల్ల కలిగే నీరసం, ఒళ్ళ నొప్పులు అలసట వంటివి మూత్ర పిండాల వ్యాధిగ్రస్తుల్లో సర్వ సాధారణం. మూత్రపిండాలు మన రక్తపోటును నియంత్రించే ముఖ్యమైన అవయవాలు. కాబట్టి, మూత్రపిండాల సమస్య ఉన్న వాళ్లకు రక్తపోటు అదుపులో ఉండకపోయే ప్రమాదం ఉంది. అధిక శాతం వారు అనేక రకాల మందులు వాడవలసిన అవసరం ఉంటుంది. అయినా అప్పుడప్పుడు బిపి హెచ్చు తగ్గులతో ఇబ్బంది పడే అవకాశం ఉంది. మూత్రం తగ్గి, ఒంట్లో అధిక నీరు చేరి పోవడం వల్ల, గుండె పైన ఒత్తిడి పెరిగి, అది సరిగ్గా పని చేయలేకపోవడం, దానితో గుండె వాపు, ఆయాసం, ఊపిరితిత్తులలో నీరు చేరడం, దానితో ఊపిరి అందక, అపస్మారక స్థితిలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉంది. రక్త ప్రసరణ బాగా అవ్వడానికైనా, రక్తం గడ్డ కట్టడానికైనా మూత్ర పిండాలు సరిగ్గా పని చేయడం ముఖ్యం. అందుకే వీరిలో గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువ.

గుర్తించడం ఎలా ?

మూత్ర పిండాల సమస్యను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులువవుతుంది. కేవలం రెండు చిన్న, అతి తక్కువ ఖర్చుతో చేసే పరీక్షలతో గుర్తించవచ్చు (సీరం క్రియాటినిన్, యూరిన్ ప్రొటీన్/అల్బుమిన్ ఎక్రెషన్). మూత్రంలో ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే, మూత్ర పరీక్షలో తెలిసే అవకాశం ఉంది. దీర్ఘ కాలిక జబ్బులు అదుపులో ఉన్నాయా లేదా అని తెలియడానికి, సంబంధిత షుగర్ పరీక్షలు, కొవ్వు పరీక్షలు చేయవలసి ఉంటుంది. కడుపు స్కాన్ చేయడం వల్ల, మూత్ర పిండాలు కుంచించుకు పోయి ఉన్నాయా అని, లేదా వాటిలోని రాళ్లను, వాపును, ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే దాన్ని గుర్తించే అవకాశం ఉంది. రక్తం ఉత్పత్తి సరిపడా అవుతుందా లేదా అని తెలిపే రక్త పరీక్ష, గుండె పని తీరును గుర్తించే గుండె స్కానింగ్, మొదలగు పరీక్షలు అవసరాన్ని బట్టి చేయించవలసి ఉంటుంది.

కిడ్నీలను కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు

-ఆహారంలో ఉప్పు తక్కువ తీసుకోవాలి.
-అధికంగా మాంసం తీసుకోకూడదు.
-ప్రతి రోజు కనీసం ముప్పై నిమిషాలు వ్యాయామం చేయాలి
-ఆహారంలో సగభాగం పీచు పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.
-ధూమపానం మానేయాలి.
-నొప్పి గోళీలు, అనవసరంగా స్టెరాయిడ్స్ వాడకూడదు.
-రక్త పోటు, మధుమేహం ఉన్న వారు తరుచూ పరీక్ష చేసుకుంటూ, సరైన వైద్యుల నుంచి మందులు వాడాలి.
-రక్త హీనత, నీరసం, ఒళ్లు నొప్పులు, వంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యుల సలహా మీద పరీక్షలు చేయించుకోవాలి.

అయితే, మూత్ర పిండాల సమస్య వల్ల, ఆరోగ్య పరమైన ఇబ్బందులే కాక, ఆర్థిక పరంగానూ ఇబ్బంది పెట్టేదే. కిడ్నీ సమస్యలను గుర్తించడం ఆలస్యమైతే చికిత్స చాలా ఖర్చుతో కూడుకుంటుంది. ఒకసారి డయాలిసిస్‌కి దాదాపు రూ.2 వేలు,వారానికి మూడు సార్లు, ప్రతిసారి నాలుగు గంటలు, అదీ జీవితాంతం చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకు డబ్బుతో పాటు, రోగితో మరొకరు కూడా తమ సమయాన్ని కేటాయించవలసి ఉంటుంది. ఒక సారి డయాలిసిస్‌కు 150 లీటర్ల నీళ్ల ఖర్చవుతాయి. అందుకే ఇలాంటి ఒక సమస్య తీవ్రతను తగ్గించడం, ముందస్తుగా గుర్తించే అవగాహన పెంచడం, తగిన చికిత్స అందించడం చాలా అవసరం. ముఖ్యంగా దీర్ఘ కాలిక జబ్బులతో బాధ పడుతున్న వారు, వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ వాటిని అదుపులో పెట్టుకోవడం చాలా ముఖ్యం.

డాక్టర్ కె.భార్గవ వర్ధన రెడ్డి
ఎంసిహెచ్.యూరాలజీ (నిమ్స్)
సీనియర్ యూరాలజిస్ట్ ,
నంద్యాల కిడ్నీ సెంటర్.

ఫ్యాటీ లివర్ - కారణాలు, లక్షణాలు, రకాలు, నివారణ

సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకరశర్మ

కొవ్వు కాలేయ వ్యాధి అనేది కాలేయంలో కొవ్వు పేరుకుపోయే వ్యాధి.

ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) రకాలు కొవ్వు కాలేయ వ్యాధి రకాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు:

1. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీస్ (NAFLD)
2. ఆల్కహాలిక్ లివర్ డిసీస్ (మద్యం సంబంధిత కాలేయ వ్యాధి) లేదా ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్

నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీస్ (NAFLD) **:** ఇది ఎక్కువగా గుర్తించబడిన ఫ్యాటీ లివర్ వ్యాధి, ఈ వ్యాధిలో మద్యాన్ని తీసుకోనప్పటికీ కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఇది సంవత్సరాలు గడిచే కొద్దీ గణనీయమైన నష్టానికి దారి తీస్తుంది. ఈ పరిస్థితిని నాలుగు దశలుగా విభజించారు, అవి ఏమనగా

నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ (NAFL)

నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ (NASH)

ఫైబ్రోసిస్, సిర్రోసిస్

నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ (NAFL): ఇది కాలేయ కణాలకు ఎటువంటి వాపు లేదా హాని కలుగజేయకుండా కాలేయంలో కొవ్వు నిక్షేపణ జరగడం ద్వారా సాధారణ కొవ్వు కాలేయ పరిస్థితిగా కూడా పిలువబడుతుంది. ఇది హెపటోమెగలీ (విస్తరించిన కాలేయం) కారణంగా కడుపులో అసౌకర్యం లేదా నొప్పికి దారితీయవచ్చు.

నాన్ ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ (NASH) : ఇది NAFLD యొక్క తీవ్రమైన రూపం. కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం, వాపు , కాలేయం దెబ్బతినడం వంటివి దీని యొక్క లక్షణాలు. NASH అనేది కాలేయ ఫైబ్రోసిస్, సిర్రోసిస్ , కాలేయ క్యాన్సర్‌కు పురోగమిస్తుంది. దీర్ఘకాలిక హెపటైటిస్ సి.వంటి ఇతర కాలేయ వ్యాధులతో NASH పరస్పర ఉనికి గలిగి సంభవించడం జరుగుతుంది.

ఈ NASH అనేది రెండు రకాలుగా వర్గీకరించబడింది: ప్రైమరీ, ఇది అధిక మద్య వినియోగంతో సంబంధం లేకుండా ఊబకాయం , మధుమేహంతో ముడిపడి ఉంటుంది.

సెకండరీ, ఇది డ్రగ్స్ లేదా టాక్సిన్స్ (విషపూరిత పదార్థాలు) ద్వారా ప్రేరేపించబడుతుంది.

ఫైబ్రోసిస్: ఫ్యాటీ లివర్ ఫైబ్రోసిస్ అనేది కాలేయంలో దీర్ఘకాలిక వాపు కారణంగా కాలేయం, ప్రక్కనే ఉన్న హెపాటిక్ రక్తనాళాలలో మచ్చ కణజాలం (ఫైబ్రోసిస్) ఏర్పడుతుంది.

సిర్రోసిస్: ఫ్యాటీ లివర్ సిర్రోసిస్ అనేది అత్యంత తీవ్రమైన దశ ఇది దీర్ఘకాలిక వాపు తర్వాత ఉద్భవిస్తుంది. దీనివల్ల కాలేయం సంకోచం చెందుతుంది. అదేవిధంగా శాశ్వత మచ్చలు ఏర్పడి నోడ్యులర్‌గా (వివిధ పరిమాణము గల కంతులతో కూడిన) కనిపిస్తాయి. ఈ తీవ్రత కోలుకోలేనిది. ఇది కాలేయ వైఫల్యానికి , కాలేయ క్యాన్సర్కు దారి తీస్తుంది.



ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయానికి) కారణాలు

ఫ్యాటీ లివర్ వ్యాధి ఈ క్రింది కారణాల వల్ల తలెత్తవచ్చు:

హైపర్లిపిడెమియా (రక్తంలో అధిక కొవ్వు ఏర్పడటం)

కాలేయ కణాలకు నష్టం జరగడం

హైపర్లిపిడెమియా: అధిక కొవ్వు వల్ల కాలేయం యొక్క జీవక్రియ సామర్థ్యం అధిగమిస్తుంది. హైపర్లిపిడెమియాకు కారణమయ్యే పరిస్థితులు ఏమనగా:

- ఊబకాయం
- మధుమేహం
- వారసత్వంగా వచ్చే హైపర్లిపిడెమియా

కాలేయ కణాలకు నష్టం: కాలేయ కణాల బలహీనత కారణంగా, కాలేయం అనేది పేరుకుపోయిన కొవ్వును విచ్ఛిన్నం చేయడం లేదా ప్రాసెస్ చేయడంలో విఫలమవుతుంది. కాలేయ అసాధారణతలకు ఈ క్రింది కారణాలు కారణమౌతాయి, అవేవనగా:

- ఆకలి
- దీర్ఘకాలిక వ్యాధులు
- ఆల్కహాలిక్ కాలేయ వ్యాధి లేదా మద్య సంబంధిత కాలేయ వ్యాధి (అత్యంత ప్రబలమైనది)
- ప్రొటీన్-క్యాలరీ పోషకాహార లోపం
- గర్భధారణ సమయంలో కొవ్వు కాలేయం వల్ల నష్టం ఏర్పడటం
- రేయాస్ సిండ్రోమ్ (కాలేయం మరియు మెదడులో వాపు ఏర్పడటం)
- హెపాటోటాక్సిన్స్ (కాలేయానికి నష్టం కలిగించే విషపూరిత రసాయనాలు)
- డ్రగ్-ప్రేరిత కాలేయ కణ నష్టం

ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) లక్షణాలు: కొవ్వు కాలేయ వ్యాధి లక్షణాలు సాధారణంగా లక్షణరహితంగా లేదా తక్కువ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది సాధారణ రక్త పరీక్షల సమయంలో గుర్తించబడుతుంది. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ లక్షణాలు , ఆల్కహాలిక్ నాన్ ఫ్యాటీ లివర్ డిసీస్ లక్షణాలను అనుభవించిన వారు అలసటను గ్రహించవచ్చు లేదా పొత్తికడుపు కుడి ఎగువ ప్రాంతంలో అసౌకర్యాన్ని అనుభవించవచ్చు. ఈ సమస్యలు కాలేయ వాపు వల్ల సంభవించవచ్చు.

కొవ్వు కాలేయ వ్యాధి యొక్క ప్రారంభ లక్షణాలు ఈ క్రింది విధంగా ఉండవచ్చు:

- ఆకలి లేకపోవడం
- వాంతులు
- బరువు తగ్గడం
- శక్తి తక్కువగా ఉన్నట్లు అనిపించడం

నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ లేదా ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి, లివర్ హెపటైటిస్ లేదా లివర్ సిర్రోసిస్ వంటి తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తుంది. అటువంటి సందర్భాలలో వచ్చే లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి, అయినప్పటికీ, వీటికి మాత్రమే పరిమితం కాదు:

- పెరిగిన శరీర ఉష్ణోగ్రత
- చర్మం పసుపు రంగులోకి మారడం (కామెర్లు)
- చర్మ దురద
- దిగువ కాళ్ళు లేదా పాదాలలో ఎడీమా (ద్రవం చేరడం)
- ఉబ్బరం
- గందరగోళం
- పోర్టల్ హైపర్ టెన్షన్ (కాలేయ సిరలో రక్తపోటు)
- పేగులో రక్తస్రావం
- మూత్రపిండ వైఫల్యం
- పొత్తికడుపులో ద్రవం ఏర్పడటం
- విస్తరించిన ప్లీహము

నివారణ మరియు చికిత్స:

- ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం
- వ్యాయామం చేయడం
- అధిక బరువును తగ్గించడం
- మద్యం సేవించకపోవడం లేదా తగ్గించడం
- వైద్యుడు సూచించిన మందులు తీసుకోవడం



ఇతర కారణాలు:

- ఊబకాయం (Obesity)
- టైప్ 2 మధుమేహం (Type 2 Diabetes)
- రక్తపోటు (Hypertension)
- అధిక కొలెస్ట్రాల్ స్థాయి (High Cholesterol)

కాలేయ ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం వైద్యులను సంప్రదించడం అవసరం.





పిల్లల్లో ఎక్కువగా వచ్చే టాన్సిల్స్,అడినాయిడ్స్

చెవి, ముక్కు, గొంతువ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ సూచనలు, సలహాలు

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

పిల్లలలో ఎక్కువగా (దవడ దబ్బిల్లు) టాన్సిల్స్, అడినాయిడ్స్ వస్తుంటాయి. వాటిని సకాలంలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే ఎలాంటి సమస్యలు ఉండవు. కొండ నాలుకకు ఇరువైపులా ఉన్న రక్షణ వ్యవస్థగా పనిచేస్తున్న టాన్సిల్స్, అడినాయిడ్స్ వాటికీ ఎలాంటి చికిత్స అందించాలి. టాన్సిల్స్ ను తొలగిస్తే పిల్లలకు గానీ పెద్దలకు గానీ ఇబ్బందులు ఎదురౌతాయా అనే అంశాలపై ప్రముఖ చెవి, ముక్కు, గొంతు వ్యాధి నిపుణులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ ప్రజాశక్తితో మాట్లాడారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయనతో ప్రత్యేక ఇంటర్వ్యూ.. పిల్లలలో వచ్చే టాన్సిల్స్, అడినాయిడ్ గురించి మరిన్ని విషయాలు డాక్టర్ శ్రీకాంత్ మాటల్లోనే తెలుసుకుందాం.

టాన్సిల్స్, అడినాయిడ్స్ అంటే ఏమిటి?

డాక్టర్: మనం నోరు పెద్దగా తెరిచి ఒకసారి అద్దంలో చూసుకుంటే గొంతులో కింద వైపున కొండ నాలుకకు ఇరువైపులా రెండు చిన్న చిన్న గోలీ లాంటివి కనబడతాయి చూడండి. వాటిని టాన్సిల్స్ అని అంటారు.. వాటికి కాస్త వెనకాల... వైపున ఉంటుంది అడినాయిడ్స్.నోరు గొంతు గుండా బ్యాక్టీరియా వైరస్ లాంటి వ్యాధి కారక సూక్ష్మక్రియలు లోపలికి చేరకుండా గొంతులలో ఇరువైపులా రక్షణగా టాన్సిల్స్ ఉంటాయి.. ముక్కు గుండా వచ్చే బ్యాక్టీరియా వైరస్‌ల నుండి రక్షణగా అడినాయిడ్స్ ఉంటాయి.. ఈ రెండు మన శరీర రోగ నిరోధక వ్యవస్థ లో భాగమే! అయితే ఇవి బయట నుండి వచ్చే సూక్ష్మ క్రిములతో నిరంతరం సాగుతుండే పోరాటంలో కొన్నిసార్లు తీవ్రంగా దెబ్బతిని ఇన్ఫెక్షన్ బారిన పడి ఇవే మనకో పెద్ద సమస్యగా పరిణమిస్తాయి.

ట్రాన్సిల్స్ అడినాయిడ్స్ ఎంత కాలం ఉంటాయి?

డాక్టర్: టాన్సిల్స్ అడినాయిడ్స్ గొంతులో వేరువేరు ప్రదేశాల్లో ఉన్నప్పటికీ ఇవి ఒకే రకానికి చెందిన లింఫ్ కణజాలం. వీటిలో టాన్సిల్స్ జీవితాంతం ఉంటాయి.. కాకపోతే వయసు పెరిగిన తర్వాత వీటి సైజు కొంతమేర తగ్గవచ్చు.. అదే అడినాయిడ్స్ 3-6 బాగా పెద్ద సైజుకు పెరిగి ఆ తర్వాత కుచించకపోవడం మొదలు పెడతాయి..12-13 ఏళ్ల వయసులో వచ్చే వారికీ చాలా మందిలో పూర్తిగా అదృశ్యమౌతాయి.. అందుకే అడినాయిడ్స్ ఉబ్బటం వంటి సమస్యలు చిన్న పిల్లలలో ఎక్కువగా కనపడుతుంది. ఇక టాన్సిల్స్ వాయటం, వాటికీ ఇన్ఫెక్షన్ రావటం వంటివి జరుగుతుంటాయి. ఇన్ఫెక్షన్ ఏ వయస్సు లో వారికైనా రావొచ్చు... ఈ లక్షణాలు ఎక్కువగా పిల్లలలోనే కనపడుతుంది..

టాన్సిలైటిస్, అడినాయిడైటిస్ అంటే ఏమిటి?

డాక్టర్: పైన చెప్పిన టాన్సిల్స్, అడినాయిడ్స్ అవి లింఫ్ కణజాలం వాపు చెందడం, ఇన్ఫెక్షన్‌కు గురి కావడాన్ని 'టాన్సిలైటిస్' 'అడినాయిడైటిస్'అంటారు.

ఎవరిలో ఇబ్బంది ఎక్కువ ఉంటుంది?ఎందుకు: చిన్నపిల్లల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. బడి తరగతి గదులలో లేక ఆటలలో పిల్లలకు ఒకరి నుండి ఇంకొకరికి బ్యాక్టీరియా లేక వైరస్ లాంటివి తేలికగా సంక్రమిస్తాయి...

టాన్సీలైటిస్ వాటి లక్షణాలు ఏమిటి? తెలుపగలరు..

డాక్టర్: టాన్సిలైటిస్‌లో తీవ్ర గొంతు నొప్పి రావడం , గుటక మింగలేక పోవడం, నోటి నుండి దుర్వాసన, జ్వరం ఉండవచ్చు. టాన్సిలైటిస్ఇన్ఫెక్షన్ తీవ్రమైతే మెడ దగ్గర, దవడ కింద ఉండే లింఫ్ గ్రందులు వాచి బిళ్ళ కట్టినట్టు ఉండొచ్చు.. నొక్కితే నొప్పిగా కూడా ఉంటాయి. ముక్కుతో మాట్లాడుతున్నట్టుగా గొంతు మారొచ్చు. ఇన్ఫెక్షన్ ముదిరితే టాన్సిల్స్ మీద, కొండ నాలుక మీద చీము తెల్లగా ఉంటుంది. చాలా సార్లు టాన్సిల్స్ తోపాటు అడినాయిడ్స్ కూడా ప్రభావితం కావొచ్చు..రెండు విడిగా కూడా రావచ్చు.

అడినాయిడైటిస్ తో శ్వాసకు ఇబ్బంది ఉంటుందంటారా?

డాక్టర్: అడినాయిడ్ వాపు వలన ముక్కు వెనుకాల వైపు ఉండే శ్వాస మార్గం మూసుకున్నట్లయి. గాలి తీసుకోవడం ఇబ్బంది అవుతుంది. దీని వల్ల ముఖ్యంగా పిల్లలలో గురక రావడం, ముక్కు దిబ్బడ, నోటి ద్వారా గాలి పీల్చడం, నోటి నుండి గురక రావడం, చెవిలో ఇన్ఫెక్షన్ రావడం, వినికిడి తగ్గడం వంటి లక్షణాలు కనపడుతాయి. టాన్సిల్స్ ఇన్ఫెక్షన్ లేకుండా ఒక్క అడినాయిడ్స్ ఇన్ఫెక్షన్ ఉంటే అలాంటి వారిలో గొంతు నొప్పి ఉండదు. కానీ ముక్కు దిబ్బడ, గురక ఉంటాయి.. కొంతమంది పిల్లల్లో శ్వాస మార్గంలో అవరోధం ఏర్పడి నిద్రలో కొన్ని సెకండ్ల పాటు శ్వాస అందకపోవడం వంటి సమస్యలు తేలేత్తుతాయి. శ్వాస సక్రమంగా లేనందు వలన రక్తంలో ఆక్సీజన్ శాతం తగ్గుతుంది. నిద్ర సరిగ్గా లేకపోవడం వల్ల చికాకు, పగటి పూట నిద్ర, ఏకాగ్రత లోపించడం వంటివి పెరుగుతాయి.. కొందరిలో శ్వాస ఆడకపోవడం వల్ల బలంగా శ్వాస తీసుకుంటారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే అరుదుగానే అయినా ఊపిరితిత్తులలో రక్త పోటు పెరగటం, గుండె కుడి భాగం బలహీన పడటం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది.

టాన్సిల్స్ ను గుర్తించడమెలా?

డాక్టర్ : ట్రాన్సిల్స్ వాపు ఇన్ఫెక్షన్ బయట కనబడుతుంది. లక్షణాలు ఆధారంగా నిర్ధారిస్తారు. మరి తరచుగా వేధిస్తుంటే గొంతు నుంచి దూదిపుల్లతో స్రావాలను సేకరించి కల్చర్ పరీక్ష ద్వారా ఇన్ఫెక్షన్‌కు కారణమవుతున్న సూక్ష్మ క్రిమి ఏమిటనేది గుర్తిస్తారు. అడినాయిడ్స్ బయటకు కనిపించదు .. కాబట్టి లక్షణాలను బట్టి ఇన్ఫెక్షన్ను చూపినట్టు అనుమానిస్తే ముఖాన్ని ఒక పక్కాగా ఉంచి ఎక్స్రే తీస్తారు పిల్లలు సహకరిస్తే అద్దంలో కానీ ముక్కు ద్వారా పంపే వీడియో ఎండోస్కోపీ ద్వారా గాని ఆడి నాయిడ్స్ ను చూడొచ్చు.

వీటికి చికిత్స ఎలా?

డాక్టర్ : ట్రాన్సిల్స్ అడినాయిడ్ వాచి ఇన్ఫెక్షన్ కు గురైన వెంటనే యాంటీబయోటిక్స్ వాడాల్సిన పనిలేదు. ముందు రెండు మూడు రోజులు విశ్రాంతితో పాటు జ్వరం, గొంతు నొప్పి తగ్గెందుకు పారాసిటమాల్, ఉప్పునీరు పుక్కిలించడం వంటివి వాడొచ్చు. చాలావరకు వాటి లక్షణాలు వీటితోనే తగ్గుముఖం పుడతాయి ఒకవేళ తగ్గకుండా నొప్పి మరింత తీవ్రమవుతుంటే అమాక్సిలిన్ వంటి యాంటీ బయోటిక్స్ వాడొచ్చు. వీటితో ఐదారు రోజుల్లోనే సమస్య పూర్తిగా తగ్గిపోతుంది. కానీ సమస్య మళ్లీ మళ్లీ వేధిస్తుంటే మాత్రం సర్జరీ చేయించుకోవడం మంచిది.

సర్జరీ ఎలాంటి వారికి ఎవరికి అవసరం?

డాక్టర్ : తరుచూ టాన్సిల్స్ ఆడినాయిడ్స్ ఇన్ఫెక్షన్స్‌తో బాధపడే వారికి సర్జరీ అవసరం అవుతుంది. ఏడాదికి మూడుసార్లు కంటే ఎక్కువగా వస్తుండే వారిలో టాన్సిల్స్ తొలగించే ఆపరేషన్ చేయటం మేలు.. అలాగే తరచుగా జలుబు, ముక్కుదిబ్బడ, గురక, నిద్రలో అవరోధం వంటి అడినాయిడ్స్ వాపు లక్షణాలు ఉంటే అడినాయిడ్స్ కూడా తొలగిస్తారు. మూడున్నర నాలుగు సంవత్సరాల వయసు నుండి టాన్సిల్స్ అడినాయడ్స్‌ను సురక్షితంగా తొలగించవచ్చు. శ్వాస నిద్ర గురక సమస్యలు ఉంటే ఇంకా చిన్న వయసులోనే వాటిని తొలగించవచ్చు.

సర్జరీ ఏ పద్ధతిలో చేయించుకోవాలి?

డాక్టర్ : టాన్సిల్స్ ను తొలగించడానికి సాంప్రదాయంగా డి సెక్షన్, స్నేర్ పద్ధతిని అనుసరిస్తారు. దీనిలో సాధారణ పరికరాలతోనే ట్రాన్సిల్స్ ను తొలగిస్తారు. ఇటీవల కాలంలో లేజర్, కొబ్లేటర్, డీబ్రైడర్ వంటి పరికరాలు పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వీటితో నొప్పి రక్తస్రావం వంటివి తక్కువ. ఈ సర్జరీల తర్వాత దుష్ప్రభావాలు రావడం అరుదు.

సందేహం అవసరం లేదు: రోగ నిరోధక వ్యవస్థలో భాగం కాబట్టి ట్రాన్సిల్స్ అడినాయిడ్స్ తొలగించడం మంచిది కాదేమోనని చాలామంది తల్లిదండ్రులు సందేహం పడుతూ ఉంటారు. పిల్లలు తరచూ టాన్సిల్స్ వాపుతో ఇబ్బంది పడుతున్న కూడా సర్జరీ చేయించడానికి ఇష్టపడరు అయితే ట్రాన్సిల్స్ ను తొలగించడం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతున్నట్టుగాని, నష్టం జరుగుతున్నట్లుగాని ఎక్కడ రుజువు కాలేదు. టాన్సిల్స్,అడి నాయిడ్స్ ఆరోగ్యంగా బాగుంటే మంచిదే కానీ అది ఇన్ఫెక్షన్‌కు గురైతే వాటి వల్ల మేలు కంటే నష్టమే ఎక్కువ. కాబట్టి వాటిని తొలగించడమే మంచిదని భావించాలి. టాన్సిల్స్ అడినాయిడ్స్‌ను ఒకసారి తొలగించిన తర్వాత మళ్లీ పెరగటానికి ఆస్కారం ఉండదు.





డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
శ్రీ సాయి చంద్ర క్లీనిక్
సంప్రదించు వేళలు :
ఉ॥ 10 : 00 గం॥ల నుండి మ॥ 2 : 00 వరకు,
సా॥ 5 : 00 నుండి రాత్రి 7 : 00 గం॥ల వరకు.
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు,
వైద్య విద్యార్థులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయదుర్గా కార్డియాక్ సెంటర్‌లైన్,
విజయడయాగ్నోస్టిక్ సెంటర్ ప్రక్కన,
గాయత్రి ఎస్టేట్, కర్నూలు
సెల్ :- 7306705962, క్లీనిక్ : 6303929789

డా॥ కె.చంద్రమౌళి రెడ్డి
M.D.GEN,MED,IDCCM.
జనరల్ ఫిజిషియన్ మరియు
ఫెలో ఇన్‌క్రిటికల్ కేర్ మెడిసిన్
సెల్ : 8897087874

డా॥ కె.అరవింద
M.B.B.S DNB.OBG
గర్భిణి మరియు
స్త్రీ వ్యాధినిపుణురాలు



మెరుగైన వైద్యసేవలందిస్తాం

-వైద్య సిబ్బంది సమయపాలన తప్పనిసరి పాటించాలి
- ప్రజాశక్తితో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కరించేందుకు కృషి చేస్తాం. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆస్పత్రి ప్రతిష్టను పెంచుతాం. ఇందులో విధులు నిర్వహించే వైద్యులు, పారా మెడికల్, శానిటేషన్ తదితర సిబ్బంది అందరూ ప్రభుత్వం నిర్దేశించిన సమయాన్ని పాటించాలి. అప్పడే ఏరోజు చేయాల్సిన పని ఆ రోజే పూర్తి అవుతుంది. ఆస్పత్రిలో ప్రజలకు అన్ని రకాల సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వాటిని అమలు చేసేందుకు తాము సంసిద్ధం అని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెన్‌డెంట్ డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో వెల్లడించిన వివరాలు....

జిజిహెచ్ పర్యవేక్షకునిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఇన్చార్జి పర్యవేక్షకునిగా విధులు నిర్వహించారు తేడా ఎలా ఉంది?

ప్రభాకర్‌రెడ్డి: ఆస్పత్రి సూపరింటెన్‌డెంట్‌గా విధులు నిర్వహించడం చాలా బాధ్యతతో కూడినది. ఆసుపత్రికి కర్నూలు జిల్లాతో పాటు రాయలసీమ, కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల నుంచి వేలాదిమంది రోగులు వారి బంధువులు వస్తుంటారు. ఒపి తీసుకుని వ్యాధులు చూయించు కునేందుకు వచ్చేవారు కొందరు అయితే మరికొందరు ఆసుపత్రిలో చేరి వ్యాధులను నయం చేసుకునేందుకు వస్తుంటారు. వారికి తోడుగా వారి బంధుమిత్రులు ఉంటారు. వీరందరికి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల వైద్య చికిత్సతో పాటు సేవలను అందించేందుకు కృషి చేస్తున్నాం. ఇన్‌ఛార్జిసూపరిన్‌టెన్‌డెంట్‌గా తక్కువ బాధ్యతలు ఉంటాయి. శాశ్వత ప్రమాణాలు కలిగిన సేవలు అందించే వీలు ఉండదు. పూర్తి బాధ్యతలతో సూపరిన్‌టెన్‌డెంట్‌గా ప్రజలకు సంపూర్ణ సేవలు అందించే వీలుంది.

వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి ఆయారాం గయారామ్ అన్నట్టుగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి దీనిపై మీ స్పందన?

ప్రభాకర్‌రెడ్డి: ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులు పారామెడికల్ సిబ్బంది శానిటేషన్ తదితర సిబ్బంది ఎవరి విధులను వారు సక్రమంగా నిర్వహించాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నిర్దేశించిన సమయం వైద్యులకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు. సిబ్బంది ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు ఇతర సిబ్బంది వారి వారి సిఫ్టుల సమయం ప్రకారం విధులు నిర్వహించాలి. విధి నిర్వహణలో సమయపాలన పాటించాలి. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటాం. సమయపాలన పాటించడం వలన ఏ రోజు పని ఆ రోజు పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది. పెండింగ్ ఫైల్స్ అనేవి ఉండవు.

ఒపి విభాగంలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎలా పరిష్కరిస్తారు?.

ప్రభాకర్‌రెడ్డి: ఆసుపత్రికి రోగులు అధిక సంఖ్యలో వస్తుండటంతో ప్రస్తుతం ఉన్న కౌంటర్ల వద్ద రద్దీగా ఉంది. సమస్యను అధిగమించేందుకు అదనపు కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఏర్పడుతున్న అసౌకర్యాన్ని తొలగిస్తాం. ప్రస్తుతం ఈ–డిజిటల్ కౌంటర్ ను ప్రారంభించి సేవలు అందిస్తున్నాం. దీంతో రోగులు త్వరగా మెరుగైన సేవలు పొందేందుకు వీలు ఏర్పడింది.

క్యాజువాలిటీ వెళ్లే దారి పక్కనే ఫార్మసీ కౌంటర్ ఉండటం వల్ల రోగుల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఉంది దీన్ని ఎలా పరిష్కరిస్తారు?

ప్రభాకర్‌రెడ్డి: క్యాజువాలిటీకి వచ్చే రోగులు ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న మాట వాస్తవమే ఫార్మసీ కౌంటర్ వద్ద మందులు తీసుకునేందుకు ప్రజలు బారులు తీరి ఉంటారు. ఈ సమస్యను అధిగమించేందుకు త్వరలో ఫార్మసీ కౌంటర్‌ను మార్పు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఎదురుగా ఉన్న భవనంలోకి ఫార్మసీ కౌంటర్‌ను తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకుంటాం

ఆసుపత్రిలో ఎంఎంసి వార్డులో బెడ్ల సంఖ్య తక్కువగా ఉండటంతో రోగులకు వైద్య చికిత్సలు సరిగా అందడం లేదు దీనిపై మీ స్పందన?

ప్రభాకర్‌రెడ్డి: ఆస్పత్రికి వస్తున్న రోగుల సంఖ్య అధికంగా ఉండటంతో ఎఎంసిలో చేరుతున్న రోగుల సంఖ్య కూడా పెరుగుతుంది. దీనికి తగినట్టుగా ఎఎంసి వార్డులో బెడ్ల సంఖ్య లేదు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బెడ్ల సంఖ్యను పెంచేందుకు దృషి చేస్తాం.

ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా , జనరేటర్ల వినియోగం ఎలా ఉంది?

ప్రభాకర్‌రెడ్డి: ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా అన్ని భవనాలకు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుంది. ప్రస్తుతం రిపేరీలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌పార్మర్లకు రూ.నాలుగు లక్షలు ఖర్చు చేసి మరమ్మతులు చేయించాం. మూడు జనరేటర్లకు సర్వీసింగ్ చేయించి సిద్ధంగా ఉంచుతున్నాం. ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా వార్డులకు ఆపరేషన్ థియేటర్లకు విద్యుత్తు నిత్యం సరఫరా ఉండేలా చర్యలు తీసుకుంటాం.

ఆధునిక జీవన శైలి మార్పు వల్ల

గుండె జబ్బులు, క్యాన్సర్

-మనిషిలో 20 -30 ఏళ్లకే గుండె, క్యాన్సర్ జబ్బులు
-ప్రభుత్వ పాలసీ ద్వారానే వీటికి అడ్డుకట్టు
-గుండెజబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ క్రాంతి చైతన్య

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

ప్రజల్లో గుండె జబ్బులు క్యాన్సర్ ఒబిసిటీ, పక్షపాతం అంటే జబ్బులు పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాటి నియంత్రణకు ప్రభుత్వం ఒక పాలసీ తీసుకువస్తే తప్ప ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ క్రాంతి చైతన్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఆహార పదార్థాల్లో వస్తున్న మార్పు వలన మనం తీసుకుంటున్న ఫుడ్ వలన గుండె జబ్బులకు క్యాన్సర్ వంటి రోగాలకు మనకు మనమే కారణం అవుతున్నామని ఆయన ప్రజాశక్తితో వివరించారు. డాక్టర్స్ డేను పురస్కరించుకొని ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ క్రాంతి చైతన్యతో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలను వివరించారు. ఇన్ఫెక్షన్ రోగాల నుండి గుండె, క్యాన్సర్ వంటి జబ్బుల బారిన ప్రజలు పెడుతున్నారని డాక్టర్ క్రాంతి చైతన్య అన్నారు. ఈ జబ్బుల పై మరిన్ని ఆసక్తికర విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం....

దేశంలో గుండె జబ్బులు, క్యాన్సర్ జబ్బులు పక్షవాత వంటి జబ్బులు పెరిగి పోతున్నాయి..కారణం మనం తినే ఆహారపు అలవాట్లలో మార్పులు రావడం, జంక్‌ఫుడ్‌కు అలవాటు పడటం, బయట ఇష్టానుసారంగా తినటం వలన ఎక్కువగా ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారు.20నుంచి 30 ఏళ్లకే యువత గుండె జబ్బులకు గురౌతున్నారు. 30నుంచి 40 ఏళ్ల కిందట ఈ జబ్బులు ఇతర దేశాలు యూరోప్, యుఎస్ఎ లండన్ వంటి దేశాల్లో ఎక్కువగా ఉండేవి. మనదేశంలో ఇన్ఫెక్షన్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, జ్వరాలు వంటివే ఉండేవి.. ఈ 40దశబ్ద కాలంలో మన దేశంలో మానవుడి జీవన శైలిలో రోగాలు ఒక భాగంగా మారాయి. ఎక్కువ భాగం ప్రతి మనిషిలో ఏదో ఒక జబ్బు ఉంటుంది. ఈ నలభై ఏళ్లలో డయాబెటిస్, పక్షవాతం, క్యాన్సర్, గుండె జబ్బులు వంటివి వస్తున్నాయి. మన దేశ జనాభా ఎక్కువగా ఉండటం వలన విదేశాల నుండి తెచ్చుకుంటున్నాం. విదేశాల్లో 45 సంవత్సరాలకు గుండె జబ్బులు వస్తుంటే, మన దేశంలో మాత్రం 20 నుండి 30 సంవత్సరాలలోపు వాళ్లకే గుండె జబ్బులు వస్తున్నాయి. ప్రధానంగా కోవిడ్ వచ్చిన తర్వాత ఈ గుండె జబ్బులతో బాధపడే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. జబ్బులు వచ్చే వయస్సు గ్రూపు చాలా తగ్గిపోయింది. గుండె జబ్బులు రావలసిన వయస్సుకు పరిమితం కాకుండా తక్కువ వయసు వారికే గుండె జబ్బులు వస్తున్నాయి. ఇటీవల కాలంలో క్యాన్సర్ డబ్బులు పెరిగిపోతున్నాయి. ప్రతి జిల్లాకు ఒక క్యాన్సర్ హాస్పిటల్ రాబోతుందంటే క్యాన్సర్ తీవ్రత ఏ రకంగా ఉండబోతుందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ రోగాలన్నీ రావడానికి ప్రధాన కారణం మన ఆహార అలవాట్లు జీవనశైలిలో బిజీ కావడం, ఒత్తిడికి లోనవ్వడం, వ్యాయామం, మానసిక ప్రశాంతత లేకపోవడం ఈ జబ్బులు సంభవిస్తున్నాయి. ఎక్కువగా మన పెద్దలు మిల్లెట్ చిరుధాన్యాల ఆహారం తీసుకునేవారు. అందుకే గత 4 ఏళ్ల కిందట చూసుకుంటే ప్రతి ఒక్కరు శారీరకంగా, మానసికంగా ఎలాంటి రోగాల బారిన లేకుండా కేవలం ఇన్ఫెక్షన్ జబ్బులను బారిన మాత్రమే పడేవారు. అన్నం తినడం ఒక స్టేటస్‌గా మార్చుకున్న మనం చిరుధాన్యాల ఆహారాలను విస్మరిస్తున్నాం. ఎక్కువగా ధూమపానం, మద్యపానం, వంటి వాటిని సేవించడం వలన కూడా గుండె జబ్బులు బారిన పడుతున్నారు. కాబట్టి మానవుడు తన ఆరోగ్యం పట్ల స్వీయ నియంత్రణ పాటించడంతోపాటు దూర అలవాట్లకు దూరంగా ఉండాలి, రోజు వ్యాయామం తప్పనిసరిగా చేస్తూ ఉండాలి. ప్రస్తుతం ఆహారపు ఆహారపు అలవాట్లలో మార్పు చేసుకోవాలి. క్యాన్సర్ గుండె జబ్బులు పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం ఒక పాలసీగా తీసుకొచ్చి వీటి నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డాక్టర్ డి. క్రాంతి చైతన్య,
ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్
ఇండస్ గుండె ఆసుపత్రి, నంద్యాల జిల్లా.

జ్వరాలకు భయపడకూడదు

-వైద్యుని పర్యవేక్షణలో మందులు వాడాలి - దోమలు, ఈగలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
-పరిసరాల పరిశుభ్రత అవసరం
-ప్రజాశక్తితో కామినేని హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి-ప్రత్యేక ప్రతినిధి కర్నూలు

'జ్వరాలు ఏవి వచ్చినా భయపడకూడదు. వైద్యుని పర్యవేక్షణలో మందులు వాడాలి.డెంగీ, మలేరియా , టైఫాయిడ్ వంటి జ్వరాలు వాతావరణ మార్పుల వల్ల స్తుంటాయి. వర్షాకాలం, చలికాలం చల్లదనం వలస ఇంఫ్లూ వైరస్ వస్తుంది. ప్రధానంగా దోమలు, ఈగలు పెరగడం, చెడు బ్యాక్టీరియా వృద్ధి, తాగునీరు, ఆహారం పరిశుభ్రంగా లేనప్పుడు ఈ వ్యాధులు ప్రబలుతాయి. అవిరాకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీటితొట్లను తరుచూ శుభ్రం చేసుకోవాలి. వాడిన కొబ్బరి బోండాలను దూరంగా పడేయాలి. నీటి గుంటలు, నీరునిలువ ఉండే కాలువల్లో దోమలు ఎక్కువగా పెరుగుతాయి. ఆయిల్‌బాల్స్, కిరోసిన్ స్ప్రే చేస్తే చనిపోతాయి. పిల్లలను స్కూళ్లకు పంపేముందు కాళ్లకు చేతులకు ఫుల్‌ప్యాంట్ దుస్తులను వేయాలి. డోమల వలన డెంగీ మలేరియా జ్వరాలు వస్తాయి. బ్యాక్టీరియా వలన టైపాయిడ్ జ్వరం వస్తుంది. జ్వరం, జలుబు, దగ్గు వస్తుంటాయి.' అని కర్నూలు కామినేని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. డాక్టర్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఆయన మాటల్లో.....

డెంగీ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి.రెండవసారి డెంగీ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెండీ జ్వరం లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు ,కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం,షాక్‌కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది. డెంగీ జ్వరం పగలు కుట్టే దోమ ద్వారా వ్యాపిస్తుంది. డెగ్యూసోకిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. సాధారణంగా జ్వరం మూడు నుండి ఐదు రోజుల మధ్య ఉంటుంది. ఏడు రోజుల వరకు ఉంటుంది. 7వ రోజునుంచి క్రమంగా తెల్లరక్త కణాలు అభివృద్ధి చెందుతాయి.10వ రోజు వరకు జ్వరం తీవ్రత పూర్తిగా తగ్గినా నీరసంగా ఉంటుంది. 20,000 కంటె తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్ ఉన్నప్పుడు ప్లేట్ లెట్స్ ఎక్కిస్తారు. సింగల్ డోనర్ ప్లేట్‌లెట్ మాత్రమే ఎక్కించాలి. ఇలాంటప్పుడు ద్రవ పదార్థాలు , మంచినీళ్లు ఒఆర్ఎస్ లాంటివి ఎక్కువగా తీసుకోవాలి.

డెంగీ జ్వరం తీవ్ర పెరిగినప్పుడు మూడు నుంచి ఐదు రోజుల్లోపే ఆకస్మిక అధిక జ్వరం , తీవ్రమెన తలనొప్పి, కళ్ళు వెనుక నొప్పి, కండరాల నొప్పి, అలసట, వికారం , వాంతులు అవుతాయి. చర్మంపై దద్దుర్లు, ఇది జ్వరం ప్రారంభమైన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తుంది. తేలికపాటి రక్తస్రావం, కొన్నిసార్లు, డెంగీ జ్వరం లక్షణాలు తేలికపాటివి , ఫ్లూ లేదా ఇతర వైరల్ సంక్రమణ లక్షణాలు కావచ్చు. డెంగీ హెమరేజిక్ జ్వరం, అధిక జ్వరం, శోషరస , రక్త నాళాలు దెబ్బతినడం, ముక్కు , చిగుళ్ళ నుండి రక్తస్రావం, కాలేయం పెద్దదిగా మారడం , రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్, మరణంగా మారవచ్చు. దీన్నే డెంగీ షాక్ సిండ్రోమ్ అంటారు. కడుపు ఉబ్బరంగా కూడా ఉండవచ్చు. రక్త కణాలు అభివృద్ధి చెందుతూ జ్వరం తీవ్రత తగ్గితే అన్నీ క్రమంగా తగ్గిపోతాయి. మనిషిలోని రోగనిరోదక శక్తిని బట్టి ఏ వయస్సు వారికైనా డెంగీ జ్వరం రావచ్చు. ఇది పిల్లలు, ముసలి వాళ్లకు ఎక్కువగా వస్తుంది. ఒబెసిటీ, బిపి, షుగర్, రక్త హీనత ఉన్న వాళ్లకు సివియర్‌గా డెంగీ పివర్ వస్తే చనిపోయే ప్రమాదం కూడా ఉండవచ్చు. కాబట్టి ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. వైద్యుని పర్యవేక్షణలో ఉండాలి.

ఏజ్వరమొచ్చినా భయపడకూడదు. డాక్టర్ పర్యవేక్షణలో మందులు వేసుకోవాలి. భయపడితే వాటి తీవ్రత ఎక్కువవుతుంది. ఒక ట్రిలియన్ బ్యాక్టీరియాతో మానవ శరీరం ఉంటుంది. ఇందులో మనిషిని కాపాడే బ్యాక్టీరియా కూడా ఉంటుంది. డెంగీకి వ్యాక్సిన్ ప్రయోగంలో ఉంది. స్టేజ్ 3లో ఉంది. త్వరలో వచ్చే అవకాశం ఉంది.

ఊబకాయం రకాలు, కారణాలు, చికిత్స నివారణ

- డాక్టర్ బాచిమంచి భరత్

సలహాలే సూచనలు

ఊబకాయం అంటే ఏమిటి?

ఊబకాయం అనేది ఒక సంక్లిష్టమైన, దీర్ఘకాలిక వ్యాధి, ఇది అధిక శరీర కొవ్వు , కొన్నిసార్లు ఆరోగ్యానికి దారితీసే అనేక కారణాలతో ఉంటుంది. శరీర కొవ్వు అనేది ఒక వ్యాధి కాదు, వాస్తవానికి. కానీ మీ శరీరంలో చాలా అదనపు కొవ్వు ఉన్నప్పుడు, అది పని చేసే విధానాన్ని మార్చవచ్చు. ఈ మార్పులు ప్రగతిశీలమైనవి, కాలక్రమేణా మరింత తీవ్రమవుతాయి. అవి ప్రతికూల ఆరోగ్య ప్రభావాలకు దారితీయవచ్చు.

ఊబకాయం యొక్క మూడు రకాలు ఏమిటి?

హెల్త్‌కేర్ ప్రొవైడర్లు ఊబకాయం ఎంత తీవ్రంగా ఉందో దాని ఆధారంగా తరగతి రకాలుగా వర్గీకరిస్తారు. వారు దీన్ని చేయడానికి బిఎంఐని ఉపయోగిస్తారు. మీ బిఎంఐ 25.0 , 29.9 kgm2ఉంటే, వారు మిమ్మల్ని అధిక బరువు విభాగంలో ఉంచుతారు. ప్రతి వ్యక్తికి ఏ చికిత్సలు ఉత్తమంగా పనిచేస్తాయో అంచనా వేయడానికి ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు ఉపయోగించే ఊబకాయం యొక్క మూడు సాధారణ తరగతులు ఉన్నాయి. వాటిలో ఉన్నవి:

క్లాస్ III ఊబకాయం: BMI 400 kg/ m^2

జీవక్రియ మార్పులు: మెటబాలిక్ సింద్రోమ్ ఊబకాయంలో ఒక సాధారణ కారకం మరియు అనేక సంబంధిత వ్యాధులకు దోహదం చేస్తుంది, వీటిలో: **టైప్ 2 డయాబెటిస్ :** ఊబకాయం ప్రత్యేకంగా టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పుట్టినప్పుడు మగవారికి కేటాయించిన వ్యక్తులలో ఏడు రెట్లు పెంచుతుంది మరియు పుట్టినప్పుడు స్త్రీకి కేటాయించబడిన వ్యక్తులలో 12 రెట్లు పెరుగుతుంది. బిఎంఐ స్కేల్‌లో మీరు పొందే ప్రతి అదనపు పాయింట్‌కి రిస్క్ 20శాతం పెరుగుతుంది. బరువు తగ్గడంతో ఇది కూడా తగ్గుతుంది.

కార్డియోవాస్కులర్ వ్యాధులు : అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తంలో చక్కెర , వాపు వంటివి హృదయ సంబంధ వ్యాధులకు ప్రమాద కారకాలు, వీటిలో , గుండెపోటు , స్ట్రోక్‌ఉన్నాయి. ఈ ప్రమాదాలు మీబిఎంఐతో కలిసికట్టుగా పెంచుతాయి. ప్రపంచవ్యాప్తంగా యుఎస్‌లో నివారించదగిన మరణాలకు కార్డియోవాస్కులర్ వ్యాధి ప్రధాన కారణం

కొవ్వు కాలేయ వ్యాధి : మీ రక్తంలో ప్రసరించే అదనపు కొవ్వులు మీ కాలేయానికి చేరుకుంటాయి. ఇది మీ రక్తాన్ని ఫిల్టర్ చేయడానికి బాధ్యత వహిస్తుంది. మీ కాలేయం అదనపు కొవ్వును నిల్వ చేయడం ప్రారంభించినప్పుడు, ఇది దీర్ఘకాలిక కాలేయ వాపు (హెపటైటిస్) దీర్ఘకాలిక కాలేయ నష్టం (సిర్రోసిస్) కు దారితీస్తుంది.

కిడ్నీ వ్యాధి : అధిక రక్తపోటు, మధుమేహం , కాలేయ వ్యాధి దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధికి అత్యంత సాధారణ కారణాలలో ఉన్నాయి.

పిత్తాశయ రాళ్లు: అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు మీ పిత్తాశయంలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడానికి కారణమవుతాయి, ఇది కొలెస్ట్రాల్ పిత్తాశయ రాళ్ల , సంభావ్య పిత్తాశయ వ్యాధులకు దారితీస్తుంది.

ప్రత్యక్ష ప్రభావాలు: ఆస్తమా ,స్లీప్ అప్నియా ,ఊబకాయం హైపోవెంటిలేషన్ సింద్రోమ్ ,ఆస్టియో ఆర్థరైటిస్ ,వెన్నునొప్పి ,గౌట్, ప్రతి 5 కిలోల బరువు పెరగడానికి, మీ మోకాలి కీళ్ళనొప్పులు వచ్చే ప్రమాదం 36శాతం పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

పరోక్ష ప్రభావాలు: ఊబకాయం కూడా దీనితో పరోక్షంగా సంబంధం కలిగి ఉంటుంది. జ్ఞాపకశక్తి , జ్ఞానం , అల్జీమర్స్ వ్యాది, చిత్తవైకల్యం యొక్క అధిక ప్రమాదంతో సహా ఆడ వంధ్యత్వం , గర్భధారణ సమస్యలు, డిప్రెషన్ , మూడ్ డిజార్డర్స్, అన్నవాహిక , ప్యాంక్రియాటిక్ , కొలొరెక్టల్ , రొమ్ము , గర్భాశయం , అండాశయాలతో సహా కొన్ని క్యాన్సర్లు.

కేలరీల వినియోగాన్ని పెంచే కారకాలు ఫాస్ట్ , సౌకర్యవంతమైన ఆహారాలు, అత్యంత ప్రాసెస్ చేయబడిన ఫాస్ట్ , సౌకర్యవంతమైన ఆహారాలు ఆహర ప్రధానమైనవి.

ప్రతిదానిలో చక్కెర ఉంటుంది : ఆహార పరిశ్రమ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రూపొందించబడలేదు. ఇది మనం బానిసలుగా మారే , మరిన్ని కొనుగోలు చేయాలనుకునే ఉత్పత్తులను విక్రయించడానికి

రూపొందించబడింది. ఆ ఉత్పత్తుల జాబితాలో అత్యధికంగా స్వీట్లు , చక్కెర పానీయాలు ఉన్నాయి. వీటిలో పోషక విలువలు లేవు , చాలా అదనపు కేలరీలు ఉంటాయి. కానీ ప్రామాణిక ఆహారాలు కూడా వాటిని మరింత ఆకర్షణీయంగా , వ్యసనపరులుగా చేయడానికి అధిక స్థాయిలో చక్కెరను కలిగి ఉంటాయి. ఇది చాలా సాధారణం, ఇది మన రుచి అంచనాలను మార్చింది.

మార్కెటింగ్ , ప్రకటనలు : విస్తృతమైన ప్రకటనలు ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, స్వీట్లు , చక్కెర పానీయాలను నెట్టివేస్తాయి, మనకు తక్కువ అవసరమయ్యే ఉత్పత్తులు కానీ పరిశ్రమకు మనం ఎక్కువగా కొనుగోలు చేయాలి. ప్రకటనలు ఈ ఉత్పత్తులను దైనందిన జీవితంలో సాధారణ , అవసరమైన భాగంలా చేస్తాయి. మద్యం అమ్మకంలో ప్రకటనలు కూడా పెద్ద పాత్ర పోషిస్తాయి. ఇది చాలా ఖాళీ కేలరీలను జోడిస్తుంది.

మానసిక కారకాలు : ఆధునిక సమాజంలో విసుగు, ఒంటరితనం, ఆందోళన , డిప్రెషన్ అన్నీ సర్వసాధారణం, ఇవన్నీ అతిగా తినడానికి దారితీస్తాయి. అవి ముఖ్యంగా మన మెదడులోని ఆనంద కేంద్రాలను సక్రియం చేసే కొన్ని రకాల ఆహారాలను తినడానికి దారితీయవచ్చు, కేలరీలు ఎక్కువగా ఉండే ఆహారాలు. మంచి అనుభూతి చెందడానికి తినడం ఒక ప్రాథమిక మానవ స్వభావం. మేము ఆహారాన్ని కనుగొనడానికి పరిణామం చెందాం. పాశ్చాత్య సమాజాలు ఇప్పుడు ఆనందిస్తున్న ఆహార సమృద్ధికి పరిణామం పట్టలేదు.

–హార్మోన్లు మన ఆకలి , సంతృప్తి సంకేతాలను నియంత్రిస్తాయి. ఒత్తిడి , నిద్ర లేకపోవడం కొన్ని మందులు ఇతర పరిస్థితులకు చికిత్స చేయడానికి మీరు తీసుకునే మందులు బరువు పెరగడానికి దోహదం చేస్తాయి. యాంటిడిప్రెసెంట్స్, స్టెరాయిడ్స్, యాంటీ–సీజర్ మందులు, డయాబెటిస్ మందులు , బీటా–బ్లాకర్స్ వాటిలో ఉన్నాయి.

మనం ఖర్చు చేసే కేలరీల సంఖ్యను తగ్గించే కారకాలు:

స్క్రీన్ సంస్కృతి : స్ట్రీమింగ్ మీడియా , అతిగా చూడటం వలన ఎక్కువ గంటలు నిశ్చల వినోదం మరింత సాధ్యమవుతుంది.

అలసట : నిశ్చల జీవనశైలి స్నోబాల్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. మీరు ఎక్కువసేపు కూర్చుంటే, మీరు అలసిపోతారు , తక్కువ ప్రేరణ పొందుతారని అధ్యయనాలు చెబుతున్నాయి. కూర్చోవడం మీ శరీరాన్ని దఢంగా చేస్తుంది.కదలికను నిరుత్సాహపరిచే నొప్పులు , నొప్పులకు దోహదం చేస్తుంది. ఇది సాధారణ ఒత్తిడిని కూడా కలిగిస్తుంది. ఇది అలసటను పెంచుతుంది.

పిల్లల సంరక్షణ పోకడలు : పిల్లలు బయట ఆడుకునే సమయం కంటే తక్కువ సమయం కేటాయిస్తారు. వారు పరివేష్టిత పిల్లల సంరక్షణ పరిసరాలలో ఎక్కువ సమయం గడుపుతారు. శారీరక శ్రమకు తగిన స్థలం లేదా సౌకర్యాలు ఉండకపోవచ్చు. పిల్లలు గమనింపబడకుండా బయట ఆడుకోవడం సురక్షితంగా లేని సాంస్కృతిక పోకడలు దీనికి కారణం. పబ్లిక్ స్థలాలకు తగినంత ప్రాప్యత , నాణ్యమైన పిల్లల సంరక్షణకు తగినంత ప్రాప్యత లేకపోవడం కూడా దీనికి కారణం. అనేక చైల్డ్ కేర్ ఎన్విరాన్‌మెంట్లు టివిని ఉచిత ఆట కోసం ప్రత్యామ్నాయం చేస్తాయి.

నిర్వహణ , చికిత్స ఊబకాయం ఎలా చికిత్స పొందుతుంది?

ఆహారంలో మార్పులు: బరువు తగ్గడానికి మీరు వ్యక్తిగతంగా చేయాల్సిన ఆహార మార్పులు మీకు వ్యక్తిగతంగా ఉంటాయి. భోజనాల మధ్య భాగం పరిమాణాలు లేదా స్నాక్స్‌లను కత్తిరించడం వల్ల కొంతమంది ప్రయోజనం పొందవచ్చు. మరికొందరికి, ఎంత తినేదానికంటే తినేదాన్ని మార్చడమే ఎక్కువ. ఎక్కువ మొక్కలు తినడం వల్ల దాదాపు ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందవచ్చు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , చిక్కుళ్ళు కొవ్వులో తక్కువగా ఉంటాయి , ఫైబర్ , సూక్ష్మపోషకాలు ఎక్కువగా ఉంటాయి. అవి మరింత పోషకమైనవి , తక్కువ కేలరీలు తిన్న తర్వాత మీరు నిండుగా , మరింత సంతృప్తి చెందేలా చేయవచ్చు.

పెరిగిన కార్యాచరణ: బరువు తగ్గడానికి , బరువు నిర్వహణకు ఆహారం , వ్యాయామం రెండూ ముఖ్యమని అందరూ విన్నారు. కానీ వ్యాయామం అంటే మితమైన వేగంతో నడవడం అనేది బరువు తగ్గడానికి అత్యంత సమర్థవంతమైన వ్యాయామాలలో ఒకటి. కేవలం 30 నిమిషాలు, వారానికి ఐదు రోజులు. భోజన సమయంలో లేదా పనికి ముందు లేదా తర్వాత రోజువారీ నడక నిజమైన మార్పును కలిగిస్తుంది.

ప్రవర్తనా చికిత్సలు: మీ బరువు తగ్గించే ప్రయాణానికి మద్దతు ఇవ్వడంలో పాత్రను కలిగి ఉండవచ్చు. ఈ పద్ధతులు సానుకూల మార్పులకు మద్దతు ఇవ్వడానికి మీ మెదడును తిరిగి మార్చడంలో సహాయపడతాయి. ఒత్తిడిని నిర్వహించడానికి , మీకు వ్యతిరేకంగా పని చేసే భావోద్వేగ , మానసిక కారకాలను పరిష్కరించడంలో కూడా వారు మీకు సహాయపడగలరు. బరువు , బరువు తగ్గించే ప్రయత్నాలు మనల్ని అనేక స్థాయిలలో ప్రభావితం చేస్తాయి, కాబట్టి ఇది మానవ వైపు మరియు ఆచరణాత్మక వైపు మద్దతుని కలిగి ఉండటం సహాయపడుతుంది.

ఔషధం: మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాత ఇతర చికిత్సలతో కలిపి ఉపయోగించే మందులను సిఫారసు చేయవచ్చు. మందులు బరువు తగ్గడానికి పూర్తి సమాధానం కాదు. కానీ అవి మరొక కోణం నుండి పరిష్కరించడానికి సహాయపడతాయి. ఉదాహరణకు, ఆకలిని అణిచివేసేవి మీ ఆకలిని ప్రభావితం చేసే మీ మెదడుకు కొన్ని మార్గాలను అడ్డగించగలవు. కొంతమందికి, ఇది పజిల్ యొక్క చిన్న భాగం కావచ్చు, కానీ ఇతరులకు ఇది పెద్దది కావచ్చు.

ఊబకాయం చికిత్స కోసం సాధారణ ఎఫ్‌డిఎ ఆమోదించబడిన మందులు:

Orlistat (Xenical®, Alli®): మీ గట్ నుండి కొవ్వు శోషణను తగ్గిస్తుంది.

Phentermine (Adipex-P®, Lomaira®, Suprenza®): మీ ఆకలిని తగ్గిస్తుంది. ఇది ఒకేసారి మూడు నెలల పాటు ఉపయోగించడానికి ఆమోదించబడింది.

Benzphetamine (Didrex®, Regimex®%):మీ ఆకలిని తగ్గిస్తుంది.

Diethylpropion (Depletite # 2®, Radtue®, Tenuate®%): మీ ఆకలిని తగ్గిస్తుంది.Phendimetrazine (Bontril®, Melfiat®%):మీ ఆకలిని తగ్గిస్తుంది.

%Bupropion-naltrexone (Contrave®%): కోరికలు , ఆహారం తీసుకోవడం తగ్గించవచ్చు. లిరాగ్లుటైడ్ (సక్సెండా): ఆకలిని తగ్గిస్తుంది , జీర్ణక్రియను నెమ్మదిస్తుంది.

సెమాగ్లుటైడ్ (వెగోవీ): ఆకలిని అణిచివేస్తుంది. సెల్యులోజ్ మరియు సిట్రిక్ యాసిడ్ (ప్లెనిటీ): మీకు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది.

Lisdexamfetamine dimesylate (Vyvanse®%): అతిగా తినే రుగ్మత యొక్క లక్షణాలను నిర్వహించడంలో సహాయపడుతుంది.

(Phentermine-topiramate (Qsymia®):మీకు తక్కువ ఆకలిని కలిగిస్తుంది.

SGLT2 ఇన్హిబిటర్లు మరియు గ్లూకాగాన్–లాంటి–1 రిసెప్టర్ అగోనిస్ట్‌ల కలయిక.

బరువు నష్టం శస్త్రచికిత్స

మీకు క్లాస్ III ఊబకాయం ఉన్నట్లు నిర్ధారణ అయినట్లయితే, బారియాట్రిక్ సర్జరీ మీకు ఒక ఎంపికగా ఉండవచ్చు. శస్త్రచికిత్స అనేది దీర్ఘకాలిక, ముఖ్యమైన బరువు తగ్గడానికి తీవ్రమైన కానీ అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం. ఇది మీ మనస్సు లేదా మీ అలవాట్లకు బదులుగా మీ జీవశాస్త్రాన్ని మార్చడం ద్వారా పని చేస్తుంది.

అన్ని బారియాట్రిక్ సర్జరీ విధానాలు మీ జీర్ణవ్యవస్థను ఏదో ఒక విధంగా మారుస్తాయి. అవి మీరు వినియోగించే , గ్రహించగల కేలరీల సంఖ్యను పరిమితం చేస్తాయి. అవి మీ జీర్ణవ్యవస్థలో మీ జీవక్రియ మరియు ఆకలిని ప్రభావితం చేసే హార్మోన్ల కారకాలను కూడా మారుస్తాయి.

బారియాట్రిక్ సర్జరీ విధానాలు ఉన్నాయి:

గ్యాస్ట్రిక్ స్లీవ్ (స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ).

గ్యాస్ట్రిక్ బ్యాండ్ (LAP బ్యాండ్).

గ్యాస్ట్రిక్ బైపాస్ (Roux-en-) .

డ్యూడెనల్ స్విచ్ .

నివారణ:నేను ఊబకాయాన్ని ఎలా నిరోధించగలను? ఉదాహరణకు రోజూ ఒక చిన్న త్యాగం ద్వారా మరియు ఒక చిన్న కార్యాచరణ చేయడం 300 కేలరీలు తగ్గించుకోగలిగే అవకాశంఉంది. రోజువారీ చిరుతిండి, చక్కెర పానీయాలు, లేదా బంగాళాదుంప చిప్స్ లేదా కేవలం రెండు డబుల్ స్టఫ్డ్ ఓరియోస్‌తో అలవాటు ఉంటే తగ్గించటం ద్వారా 150 కేలరీలు , పాదయాత్రకు వెళ్లండి లేదా 25 నిమిషాల పాటు ఎలిక్ట్రికల్ మెషీన్‌ని ఉపయోగించం లేదా 35 నిమిషాల పాటు వేగంగా నడవండి తద్వారా మరో 150 కేలరీలు తగ్గుతుంది. మీ ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిల్వ చేయండి , మీరు బయటకు వెళ్లినప్పుడు ప్రత్యేక సందర్భాలలో మాత్రమే స్వీట్లు , ట్రీట్‌లను చేయండి.

మీ ఒత్తిడిని , మీ హార్మోన్ స్థాయిలను అదుపులో ఉంచడానికి తగినంత నిద్ర పొందడానికి ప్రయత్నించండి. మీ ప్రయత్నాలు మీ బరువును ఎలా ప్రభావితం చేస్తాయి అనేదాని కంటే సానుకూల మార్పులు , ఆరోగ్యకరమైన కార్యకలాపాలపై దృష్టి పెట్టండి ఆరోగ్యాన్ని పెంపొందించుకోండి

భరత్ హాస్పిటల్
డాక్టర్ బాచిమంచి భరత్
ఎండి., డిఎం. ఎండోక్రైనాలజీ
షుగర్, థైరాయిడ్, ఒబెసిటీ, హార్మోన్ వ్యాధుల సూపర్ స్పెషలిస్ట్



కిడ్నీలో రాళ్లకు కారణాలు చికిత్స

యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్.డాక్టర్ యం.ఆండ్రూస్ జేసుదాస్

'కిడ్నీలో రాళ్లు ఏర్పడడానికి అనేక కారణాలు ఉన్నాయి. మూత్ర నాళంలో ఏదైనా భాగాన్ని ప్రభావితం చేయవచ్చు. మూత్రపిండాల నుండి మూత్రాశయం వరకు, తరచుగా మూత్రం కేంద్రీకృతమై ఉన్నప్పుడు రాళ్ళు ఏర్పడతాయి. ఖనిజాలు స్ఫటికీకరణ కలిసి ఉంటాయి' అని యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్.డాక్టర్ యం.ఆండ్రూస్ జేసుదాస్ తెలిపారు. నేడు డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. కిడ్నీలలో రాళ్లు ఏర్పడడానికి కారణాలు, చికిత్స విధానాలపై ఆయన వివరించారు. ఆయన మాటల్లోనే..

'కిడ్నీలో రాళ్లను దాటడం చాలా బాధాకరమైనది. కానీ రాళ్లు సకాలంలో గుర్తించబడితే సాధారణంగా శాశ్వత నష్టం జరగదు. పరిస్థితిని బట్టి, కిడ్నీ స్టోన్‌ను పాస్ చేయడానికి నొప్పి మందులు తీసుకోవడం, చాలా నీరు త్రాగడం తప్ప ఇంకేమీ అవసరం లేదు. ఇతర సందర్భాల్లో – ఉదాహరణకు మూత్ర నాళంలో రాళ్లు పేరుకుపోయినట్లయితే, యూరినరీ ఇన్ఫెక్షన్తో సంబంధం కలిగి ఉంటే లేదా కలత కలిగిస్తే – శస్త్రచికిత్స అవసరం కావచ్చు.

వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి..?

మీకు పైన పేర్కొన్న ఏవైనా సంకేతాలు, లక్షణాలు ఉంటే ఆందోళన చెందుతారు. అవి అనుభవిస్తున్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

1. జ్వరం, చలితో కూడిన నొప్పి
2. వికారం, వాంతులు కలిసి నొప్పి
3. మూత్రంలో రక్తం
4. నొప్పి చాలా తీవ్రంగా ఉన్నప్పుడు, కదలకుండా కూర్చోలేనప్పుడు
5. మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది ఉన్నప్పుడు.

కిడ్నీలో రాళ్లు ఉన్న వాళ్ళు తినకూడని ఆహార పదార్థాలు :

పాలకూర, గుమ్మడికాయ, సపోటా, గోడంబి, టమాట, క్యాలీఫ్లవర్, పుట్టగొడుగులు, ఉసిరికాయ, దోసకాయ, వంకాయ, క్యాబేజీ, మటన్ తగ్గించాలి. చికెన్ తగ్గించాలి.

కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్ళు కింది పదార్థాలు తినవచ్చు :

కొబ్బరి బొండం, బార్లీ బియ్యం, అరటిపండు, బాదంపప్పు, క్యారెట్, కాకరకాయ, మొక్కజొన్న, నిమ్మకాయ, పైనాపిల్, ఉలవలు, బత్తాయి, చేపలు, దానిమ్మపండు తినాలని డాక్టర్ ఎం.ఆండ్రూస్ జేసుదాసు తెలిపారు.

టెనిస్టిపేస్ ఇంజక్షన్‌తో పక్షవాతానికి మెరుగైన చికిత్స

న్యూరాలజిస్టు డాక్టర్ సురేంద్రబాబు , కర్నూలు

పక్షవాతం లక్షణాలు: పక్షవాతం (స్ట్రోక్) ప్రారంభమైన నాలుగు – ఐదు గంటల లోపు హాస్పిటల్‌కు వచ్చిన రోగులకు సిటీ స్కాన్, ఎంఆర్ఐజెడ్ స్కాన్ చేసి క్లాట్ నిర్ధారించి ఇంజక్షన్ ఇస్తాం. ఇంజక్షన్ ద్వారా రక్తనాళం లోపలి క్లాట్ కరిగి తిరిగి మెదడుకు రక్త సరఫరా జరిగే అవకాశం ఉంది.

ఎవరు అర్హులు: ఇంజక్షన్ ఇవ్వడానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.ఈ ఇంజక్షన్ స్ట్రోక్ ఉన్న వారికి మాత్రమే ఇస్తాం. తలలో రక్తస్రావం ఉన్న వారికి ఇస్తారు. ఈ ఇంజక్షన్ 4–5 గంటల లోపల ఆస్పత్రికి వచ్చిన వారికి మాత్రమే ఇవ్వాలి. ఆపై వచ్చిన రోగులకు టాబ్లెట్స్ (Antiplatelets) ఇస్తారు. రక్తపోటు 185 /110 కంటే ఎక్కువ ఉన్నవారికి ఇవ్వకూడదు. కడుపులో రక్తస్రావమున్నా ఇవ్వకూడదు. నెలలోపు ఏదైనా సర్జరీ జరిగినా వారికి ఇవ్వకూడదు.

ఇంజక్షన్ యొక్క ఉపయోగాలు: ఇంజక్షన్ ఇవ్వడం వల్ల స్ట్రోక్ వల్ల కలిగే వైకల్యాన్ని తగ్గించవచ్చు. స్ట్రోక్ వచ్చిన వారికి సమయం గడిచే కొద్దీ మెదడు యొక్క డ్యామేజ్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీలైనంత త్వరగా ఇంజక్షన్ లేదా చికిత్స తీసుకోవాలి. ఈ ఇంజక్షన్ ఇప్పుడు రూ.30 వేలకు మార్కెట్లో అందుబాటులో ఉంది.

డాక్టర్ సురేంద్రబాబు
న్యూరాలజిస్టు, కర్నూలు